# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 21, అక్టోబర్ 2024 | 16 పేజీలు


## దళితులకు ప్రాధాన్యతను కల్పించిన పార్టీ కాంగ్రెస్



**సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన రాష్ట్ర మంత్రి పొన్నం, ఎమ్మెల్యే కవ్వంపల్లి**

మానకొండూర్, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ప్రాధాన్యత కల్పిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల విశ్వవిద్యాలయాల కులపతుల నియామకాలలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని నియమించడం పట్ల దళిత జాతి బిడ్డలు గర్వపడుతున్నారని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.

2లో...

## రైతు భరోసా ఎగ్గొట్టిన సర్కార్

# గద్దె దిగాలి

**కాంగ్రెస్ వస్తే రైతుబంధు బంద్ చేస్తారన్నది నిజమే**

**రైతులను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

చిగురుమామిడి, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతుబంధు బంద్ చేస్తారన్న మాజీ సీఎం కేసీఆర్ చెప్పిన మాటలు అక్షరాల నిజం అయ్యాయని, రుణమాఫీ చేయడంలో కూడా పూర్తిగా విఫలం అయ్యారని, రైతులను దగా చేస్తూ, అబద్దాల పునాదుల మీద ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని నిరసిస్తూ చిగురుమామిడి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ఆదివారం రోజున మండల కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున ధర్నా చేశారు.



2 లో...



## కంటి చూపు మెరుగుకు..

# సీతాఫలం

**వ్యాధుల నుంచి రక్షణకు దోహదం**

**అధిక రక్తపోటును నివారిస్తుంది**

**భగ్గుమంటున్న శీతాఫలం ధరలు**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: ఆరోగ్యానికి శ్రీరామరక్ష సీతాఫలం. ఈ పండులో శరీరానికి మేలు చేసే పోషకాలు దాగుంటాయని పూర్వీకులు, పెద్దలు చెబుతుండేవారు. శీతాకాలంలో లభించే ఈ రుచికరమైన పండును చాలా మంది ఇష్టంగా తింటారు. గతంలో ఇండ్లలో పండే సీతాఫలం పంట రానురానూ  అంతరించి పోయాయి. సాధారణంగా ఇండ్ల పరిసరాల నుంచి కొండ ప్రాంతాల్లో, అడవి మార్గాల్లో ప్రస్తుతం శీతాఫలం లభిస్తుంది. ఆగస్టు నుంచి నవంబర్ వరకు ఈ పంట సులువుగా దొరుకుతుంది.



2 లో...



**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**అంబేద్కర్ నగర్, సుందరయ్యనగర్ అర్బన్ పిహెచ్‌సీల ఆకస్మిక తనిఖీ**

2లో...

## ప్రజలు వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 20, ప్రభాతవార్త: జిల్లా ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్, సుందరయ్య నగర్‌లోని పిహెచ్‌సిలను ఆదివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## ఓవర్ లోడ్, హై స్పీడ్‌తో

# దూసుకొస్తున్న లారీలు



**ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్ లేని లారీలు రోడ్లపైకి**

**రోడ్లపైనే పార్కింగ్, నియంత్రించాలంటున్న ప్రజలు**

**పట్టించుకోని సంబంధిత అధికారులు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త: సుల్తానాబాద్ మండలం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన ప్రాంతం. దాదాపు 140కి పైగా రైస్ మిల్లులు, గోదాంలు, కాటన్ మిల్లులు, క్రషర్స్, గ్రానైట్ క్వారీలు, ఇటుక బట్టీలు, అనేక వ్యాపారాలు మండలంలో పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి.

2 లో..

# రైతు భరోసా ఎగ్గొట్టిన సర్కార్ గద్దె దిగాలి

మొదటి పేజి తరువాయి...

పోలీసుల రంగప్రవేశంతో ధర్నా విరమించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు చేపటిన్టన ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, అధ్యక్షుడు మామిడి అంజయ్యలు మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నేటి వరకు పూర్తి స్థాయిలో అమలు చేయలేదని, కళ్యాణ లక్ష్మీ తులం బంగారం ఏమైందని, ఇందిరమ్మ ఇండ్లకు మోక్షం ఎప్పుడని, అదిగో ఇదిగో అంటున్న రేషన్ కార్డులు ఎప్పుడు ఇస్తారని, రైతులకు, కౌలు రైతులకు భరోసా ఏడాదికి రూ: 15000 సాయం ఏదని, మహాలక్ష్మి పథకం ద్వారా నెలకు రూ: 2500 అందించేది ఇంకా ఎప్పుడని, వ్యవసాయ కూలీలకు అందించే రూ: 12000 ఎప్పుడని, యువ వికాసం ద్వారా చదువుకునే విద్యార్థులకు 5లక్షల రూపాయల ఆర్థిక సాయం ఏదని, 10లక్షల ఆరోగ్య బీమా అమలు వంటి పథకాలు అందని ద్రాక్షలాగా మిగలాల్సిందేనా అంటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు దుయ్యబట్టారు. కాంగ్రేస్ ప్రభుత్వ అస్తవ్యస్థ పరిపాలనకు ప్రజలు విసుగు చెందుతున్నారని, త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని, పూటకో మాట మాట్లాడుతున్న కాంగ్రేస్ పార్టీ మంత్రుల మాటలు కూడా జనం నమ్మె పరిస్థితిల్లో లేరని అన్నారు. ఇదే పరిపాలన కొనసాగితే ప్రజలు తిరగబడతారని, అందుకు ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ నిరంతరం అండగా



ఉంటుందని వారు అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో పార్టీ నాయకులు సాంబారి కొమురయ్య, జంగ వెంకటరమణారెడ్డి, రావెూజు కృష్ణమాచారి, మంకు శ్రీనివాస్‌రెడ్డి, బేతి రాజిరెడ్డి, పెసరి రాజేశం, పెనుకుల తిరుపతి, నాగెల్లి రాజిరెడ్డి, దుడ్డెల లక్ష్మినారాయణ, జక్కుల రవిందర్, తాటికొండ సందీప్‌రెడ్డి, బెజ్జంకి రాంబాబు, కరివేద మహేందర్‌రెడ్డి, మక్బుల్ పాషా, మహంకాళి కొమురయ్య, కానుగంటి భూంరెడ్డి, దేశిని రాజయ్య, అన్మాండ్ల సత్యనారాయణ, బోయిని మనోజ్, యాళ్ళ జనార్ధన్‌రెడ్డి, ఆకవరంమఠం భవానిశివాని ప్రసాద్, బోయిని రమేష్, బుర్ర తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు ప్రాధాన్యతను కల్పించిన పార్టీ కాంగ్రెస్



మొదటి పేజి తరువాయి...

రాష్ట్రంలో తొమ్మిది విశ్వవిద్యాలయాల కులపతుల నియామకాల్లో ఎస్సీ సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం బిఆర్ఎస్ పాలనలో దళితులను చిన్నచూపు చూసిందని ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దళితులకు ప్రాధాన్యత ఇస్తూ విశ్వవిద్యాలయ కులపతుల నియామకాల్లో దళితులను నియమించడం పట్ల దళిత జాతి కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రుణపడి ఉంటారని కవ్వంపల్లి అన్నారు.

# ప్రజలు వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి





మొదటి పేజి తరువాయి...

ఆసుపత్రిలోని ఓపి, సిబ్బంది రిజిష్టర్, రక్త పరీక్షల ల్యాబ్, ఇన్ పేషంట్ గదులు, ఆసుపత్రి ఆవరణ, మందులను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులతో కలెక్టర్ మాట్లాడారు. అంబేద్కర్‌నగర్ అర్బన్ పిహెచ్‌సీ పరిధిలో గత నెలలో ఎన్ని కాన్పులు అయ్యాయని వైద్యాదికారిని అడిగి తెలుసుకున్నారు. 18 డెలివరీలు చేసినట్లు డాక్టర్ కలెక్టర్‌కు తెలిపారు. దీంతో కలెక్టర్ పలువురు బాలింతలతో ఫోన్లో మాట్లాడారు. ఎక్కడ ఆసుపత్రిలో డెలివరీ అయ్యారు..?పాప అలాగే బాలింత ఆరోగ్య సమాచారాన్ని ఆరా తీశారు. అలాగే డెలివరీకి సమయం ఉన్న గర్భిణీలతోను ఫోనులో కలెక్టర్ మాట్లాడారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు, మందుల వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సిబ్బంది అందరు సమయపాలన పాటించాలని, ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకునేలా అందరికి అవగాహన కల్పించాలన్నారు. సహజ కాన్పులు అయ్యేలా గర్భిణీలకు సలహాలు, సూచనలు శిక్షణ అందించాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణవేణి సిబ్బంది ఉన్నారు.

# ఓవర్ లోడ్, హై స్పీడ్‌తో దూసుకొస్తున్న లారీలు

మొదటి పేజి తరువాయి...




నిత్యం లారీలల్లో ఇక్కడి నుంచి ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు గ్రానైట్, వడ్లు, నూకలు, పత్తి బియ్యం, ఇటుక ఇతరత్రా రవాణా విపరీతంగా జరుగుతుంది. మండలంలో దాదాపు 500 వరకు ఉంటాయి. ఇనూ స్రెన్స్, ఫిట్నెస్ లేని పత్రాలతో లారీ డ్రైవర్లు ఇష్టానుసారంగా ఓవర్ లోడ్, హైస్పీడ్‌తో నడుపుతూ ప్రమాదాలు సృష్టిస్తున్నారు. నిత్యం లారీలతో పట్టణం కిటకిటలాడుంటుంది. శాస్త్రి నగర్, రాజీవ్ రహదారి, కాల్వ శ్రీరాంపూర్ చౌరస్తా ఏరియాలో లారీలను రోడ్లపైననే పార్కింగ  చేస్తుండటంతో, ప్రయాణం చేసే వారికి తీవ్ర ఇబ్బందులు, ట్రాఫిక్ సమస్య విపరీతంగా ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. స్థానిక అంబేద్కర్ చౌరస్తా మూల మలుపు వద్ద లారీలతో అక్కడి వారు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఓవర్ లోడ్‌తో లారీ డ్రైవర్లకు బ్యాలెన్స్ కంట్రోల్ కాక ప్రమాదాలు ఏర్పడి, రిపేరుతో రోడ్లపైనేల లారీలు ఆగిపోతున్నాయి. గతంలో లారీ ప్రమాదంలో ఎంతో మంది మృతి చెందిన సంఘటనలు సైతం ఉన్నవి. అంతేగాకుండా కొందరికి డ్రైవింగ్ లైసెన్స్ లేకున్న గాని లారీలు నడుపుతున్నట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఓవర్ లోడ్, హైస్పీడ్‌తో వెళ్లే లారీలపై కఠిన చర్యలు తీసుకొని రోడ్లపైన పార్కింగ్ చేయకుండా, ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా చూడాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# కంటి చూపు మెరుగుకు సీతాఫలం

మొదటి పేజీ తరువాయి...

ఆగస్టు నుంచి నవంబర్ వరకు ఈ పంట సులువుగా దొరుకుతుంది. మామిడి పండ్లు, ఆపిల్ పండ్ల మాదిరి ప్రతి ఒక్కరూ శీతాఫలాలను కూడా తింటారు. ఈ పండు అవసరమైన పరిమాణంలో తీసుకుంటే ఆరోగ్యానికి మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రధానంగా ఈ పండు వల్ల కంటి చూపును మెరుగు పరుస్తుంది. దీనిలోని పోషకాలు, వివిధ రకాల యాంటీ ఆక్సిడెంట్లు శరీరంపై పనిచేయడమే కాకుండా వీటి వల్ల శరీరంలోని కొన్ని భాగాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. కెరోటినాయిడ్ యాంటీ ఆక్సిడెంట్ లుటిన్ మాదిరి ఈ పండు వల్ల కండ్లతో చూసే సామర్థ్యాన్ని మరింతగా పెంచుతుంది. శరీరం లోపల ఫ్రీరాడికల్స్ పరిమాణం ఎక్కువగా పెరిగిన సందర్భంలో అవి ఒక్కొసారి దృష్టిని కూడా దెబ్బతీస్తాయి. దీంతో పాటు వయసు పెరగడం,లేదా స్ర్కీన్‌పై ఎక్కువ సమయం గడపడం వల్ల దృష్టి కూడా దెబ్బతింటుంది. ఈ పరిస్థితులలో నివారించడానికి లుటిన్ స్థాయిని బట్టి అవసరానికి తగ్గ మోతాదులో ఉపయోగపడుతుంది. అనేక వ్యాధుల నుంచి రక్షించడంతో పాటు శీతాఫలంలో యాంటీ ఆక్సిడెంట్లు చాలా మంచి మొత్తంలో లభిస్తాయి. ఇందులో ఫ్లేవనాయిడ్లు, కెరోటిన్‌నాయిడ్లు, కైరోలాయిక్,యాసిడ్, మిటమిన్ సి లభించడంతో పాటు చర్మాన్ని కూడా రక్షిస్తుంది. గుండెను, కండ్లను ఆరోగ్యంగా ఉంచుతూ క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తుంది. శీతాఫలంని మితంగా తినడం వల్ల అధిక రక్తపోటు నుంచి జీర్ణ క్రియ వరకు ఆరోగ్య సమస్యలను అధిగమించవచ్చును. ఈ పండును క్రమంగా కాకుండా అధికంగా తీసుకుంటే ఒక్కొసారి మెదడు, ఆరోగ్యాన్ని దెబ్బతిస్తుంది. అధిక పరిమాణంలో వినియోగించినప్పుడు మాత్రమే ఇలాంటి వ్యాధులు సంక్రమిస్తాయి. అక్టోబర్ నెల రాగానే చాలా మందిలో నోరూరించే శీతాఫలం గుర్తుకువస్తుంది. ఈ కాలంలో ప్రారంభయ్యే అనేక అనారోగ్య సమస్యలు వెంటాడుతుంటాయి. ముఖ్యంగా కరోనా ఇన్‌ఫెక్షన్ తరువాత పెద్ద సంఖ్యలో ప్రజలు మానసిక ఆరోగ్య సమస్యలు చవిచూశారు. దీని భారిన పడినవరికి వారానికి రెండు, మూడు సార్లు శీతాఫలం తినాలని నిపుణులు అంటున్నారు. ఒక అధ్యాయనం ప్రకారం ఒక కప్పు శీతాఫలం తినటం వల్ల ఒక వ్యక్తిలో 24 శాతం 160గ్రాముల విటమిన్ బి6 లభిస్తుంది.ఇది మానసిక స్థితిని కూడా అదుపులో ఉంచడంతో పాటు శీతాఫలం వాడే వినియోగాన్ని పోటాషియం పుష్కలంగా ఉంటుందని కూడా నిపుణులు పేర్కొంటున్నారు. రోజువారీ శీతాఫలం అవసరాల్లో 10 శాతం పోటాషియం, 6 శాతం మెగ్నిషియాన్ని అందిస్తుంది. పరిశోధలన ప్రకారం ఒక వ్యక్తికి ప్రతిరోజు 4,700 మి.గ్రాముల పోటాషియం అవసరం పడుతుంది. కాని పోటాషియం అవసరాలను తీర్చుడానికి శీతాఫలం తినడమే మంచిదంటున్నారు. అంగట్లో సరుకులాగా దొరుకుతుందనుకున్న ప్రస్తుత సీజన్‌లో డజను ఒక్కంటికి రూ.500 ధర పలుకుతుంది. ఈ పండును సామాన్య ప్రజలు కొనుగోలు చేయుటానికి పెరిగిన ధరల వలన ఇబ్బంది పడుతున్నారు. శీతాఫలాన్ని తినే వినియోగంలోకి పరిశీలిస్తే పైభాగాన్ని తొలగించి, గింజలను తీసివేసిన తరువాత మాత్రమే భుజించాల్సి ఉంది. ఈ క్రమంలో విత్తనాలను, తొక్కను పూర్తిగా నివారించి తినకపోతే ఆరోగ్యానికి హానికరంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

## కేంద్రంలో మోడీ పాలన ఆకర్షించి బిజెపిలో సభ్యత్వాలు

**మల్యాల, ప్రభాత వార్త:** కేంద్రంలో మోదీ పాలన కు గ్రామస్థాయిలో భారీ స్పందన ఉందని, దీంతో బిజెపి సభ్యత్వ నమోదు జోరుగా సాగుతుందని కరీంనగర్ సభ్యత్వ నమోదు కో ఆర్డినేటర్ జాడి బాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాల్యాల మండలం సర్వాపూర్, బలవంతపూర్ గ్రామాలలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు వార్డులలో మోదీ పాలన  పై ప్రచారం నిర్వహించి సభ్యత్వ నమోదు పై అవగాహన కల్పించారు. అనేక మంది బిజెపి సభ్యత్వం పొందుటకు ఉత్సాహం చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సంఘని రవి, నాయకులు మెడారి దొడ్డి హరీష్, ఎన్నం చంద్రశేఖర్, గంగాధర్, బైరి ఆనంద్ రెడ్డి, బొద్దుల మహేందర్, దాసరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఆస్తి తగాదలో అన్నను నరికి తమ్ముడు

- సంఘటన స్థలాన్ని పరిశీలించిన డీఎస్పి ఉమామహేశ్వరరావు
- ఆస్తి తగాదలే ముఖ్య కారణం

మల్లాపూర్, ప్రభాతవార్త: ఆస్తి తగాదాలతో సొంత అన్ననే అతి కిరాతకంగా తమ్ముడు నరికి చంపిన సంఘటన జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ఒబులాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. డీఎస్పి ఉమామహేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం ఒబులాపూర్ గ్రామానికి చెందిన పల్లపు సాయిలు, చంద్రి అన్నదమ్ములు. వీరి ఇరువురి మధ్యన గత కొద్ది రోజులుగా ఆస్తి విషయంలో గొడవలు జరగుతు న్నాయని ఈ క్రమంలోనే అన్న దమ్ముల మధ్య గొడవలు జరుగగా మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఇరువైపుల వారిపై నుండి కేసు నమోదు అయ్యిందని తెలిపారు. ఇంతటితో ఆగకుండా కక్ష పెంచుకున్న తమ్ముడు అన్నను ఎలాగైనా చంపాలని నిర్ణయించుకొని పథకం ప్రకారం ఒబులాపూర్ గోదావరి బ్రిడ్జి కూత వేటు దూరంలో అన్నను అక్కడకు రప్పించి పెద్ద బండరాయితో తలపై మోదాడు. అంతటితో మరణించిండో లేదో అని పెద్ద కత్తితో తల నరికి చంపాడని డీఎస్పి ఉమామహేశ్వరరావు తెలిపారు. సంఘటన స్థలాన్ని సీఐ నిరంజన్‌రెడ్డి. మల్లాపూర్ ఎస్సై కిరణ్‌కుమార్ పరిశీలించారు. హత్య చేసిన నిందితుడు పరారీలో ఉన్నాడు. పట్టుకున్నాక పూర్తి వివరాలు తెలుపుతామని తెలిపారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నమ్మించి మోసం చేసింది

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి, ప్రభాతవార్త : ఇస్తామని హామీ ఇచ్చి హామీని నిలబెట్టుకోకుండా మోసం చేసిందని, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. రైతులకు రైతు భరోసా అందించాలని డిమాండ్ చేస్తూ టిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆదివారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రైతు భరోసా డబ్బులు వస్తాయని ఆశించి రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు తెలిపారని, గెలుపొందిన తర్వాత రైతులతో పాటు సామాన్య ప్రజలను సైతం మోసానికి గురి చేశారని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ చేసాం అని చెప్పుకుంటున్న ప్రభుత్వం కేవలం 40 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందని విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం హైడ్రా పేరుతో హైదరాబాద్‌లోని పేదల ఇండ్లను కూల్చడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిం చారు. భవిష్యత్తులో రైతులతో పాటు సామాన్య ప్రజలు కాంగ్రెస్‌పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్, మున్సిపల్ సంగి సత్తమ్మ, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, స్థానిక బీఆరెస నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా

# రైతులను మోసగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ చెల్లించాలి

- బిఆర్ఎస్ నాయకులు డిమాండ్

గొల్లపల్లి, ప్రభాతవార్త : రైతు భరోసా ఎత్తివేసే కుట్రలో భాగంగానే గత సీజన్ నుండే రైతు భరోసాను బంద్ చేశారని రైతు భరోసా, రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయాలని కోరుతూ గొల్లపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కెటిఆర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గొల్లపల్లి మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు రైతులకు ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేస్తామని రైతు భరోసాని రూ.10 వేల నుండి 15 వేలకు పెంచుతామని అన్నారని కానీ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రెస్‌మీట్‌లో రైతు భరోసా లేదని చెప్పడం రైతు వ్యతిరేక విధానాలతో రైతుల నడ్డి విరిచే విధంగా ఉందని రైతులను అవమానించేలా మాట్లాడారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి రైతు భరోసా, రైతు రుణమాఫీ రెండు లక్షలు పూర్తిస్థాయిలో చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు బొల్లం రమేష్, మాజీ ఎంపిపి, జెడ్పిటిసి నక్క శంకరయ్య, గోస్కుల జలేందర్, బిసి సెల్ అధ్యక్షుడు బలభద్రుల కిషన్, యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్, మాజీ సర్పంచులు అలిశెట్టి రవీందర్, ఏరవేణి రమేష్, మాజీ జిల్లా రైతు బంధు సభ్యులు ఒరగంటి అశోక్‌రావు, మాజీ మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ కాంపల్లి హన్మండ్లు, కనుకుట్ల లింగారెడ్డి, మాజీ ఎంపిటిసి గోస్కుల రాజన్న, నాయకులు కనుకుట్ల లింగారెడ్డి, పొన్నగంటి రత్నం బిఆర్ఎస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

బుగ్గారం, ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో చికెన్ గున్యా డెంగ్యూ జ్వరాలతో మరణాలపై జెడ్పిటిసి బాదినేని రాజేందర్ స్పందించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాల్సిన సమయం వచ్చిందన్నారు. చిన్న చిన్న వయస్సు వారికి డెంగ్యూ జ్వరాలతో రక్తకణాలు తగ్గడం మెదడుకు ఎక్కి ప్రాణాలు కోల్పోతున్నారు అన్నారు. అధికారులు సరైన సానిటేషన్ చేసి ఊరిలో ఏ వాడలా జ్వరాలు తీవ్రత ఎక్కువ ఉందో గుర్తించి కావాల్సిన మెడిసిన్ అక్కడే అందిస్తే ప్రాణాల దాకా పోకుండా కాపాడు కోవచ్చన్నారు. సర్పంచులు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు వార్డు మెంబర్‌లు లేకపోవడం వల్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోందన్నారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. సరైన జాగ్రతలు తీసుకోకపోవడం వల్ల బుగ్గారంలో 4గురు వ్యక్తులను కోల్పోయామన్నారు.



## ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ పరామర్శ

బుగ్గారం, ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామానికి చెందిన గాజుల శంకరయ్య, మాజీ సర్పంచ్ కొమ్మినేని నారాయణ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## నేరాలు-దారుణాలు

### ఇసుక లారీ ఢీకొని వాహనదారుడికి తీవ్ర గాయాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త : దైవ ప్రసాదం బంధువులకు ఇచ్చి తిరిగి ఇంటికి వస్తుండగా ఇసుక లారీ ఢీకొని ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామానికి చెందిన గర్వందుల శశి కుటుంబ సభ్యులు గత వారం దైవదర్శనానికి వెళ్లి వచ్చారు. అట్టి దైవ ప్రసాదాన్ని స్నేహితుడితో కలిసి వెల్గటూర్‌లో ఉన్న బంధువులకు ఇచ్చి తిరుగు ప్రయాణంలో గొల్లపల్లి మీదుగా మల్లన్నపేట వెళ్తుండగా గొల్లపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంతంలోకి రాగానే వెనుక నుండి వస్తున్న ఇసుక లారీ ఢీకొని చేయిపై నుండి వెళ్లడంతో చేయి విరిగి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వగా అంబులెన్స్ సిబ్బంది రాజశేఖర్, అనిల్‌లు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ చేయగా మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ తరలించినట్లు సమాచారం.

### గంజాయి కలిగి ఉన్న ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

- 70 గ్రాముల గంజాయి స్వాధీనం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



గంజాయి కలిగి ఉన్న ముగ్గురు వ్యక్తులను గోదావరిఖని టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగానగర్ ఫ్లైఓవర్ వద్ద ఎస్ఐ ఎ.వెంకటకృష్ణ తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక బైక్‌పై పవర్ హౌస్ కాలనీకి చెందిన మొహమ్మద్ సాజిద్ బాబా, కాకతీయనగర్‌కు చెందిన తనుగుల అమన్, న్యూపోరట్‌పల్లికి చెందిన ఈదునూరి అక్షయ్ అనే ముగ్గురు వ్యక్తులు వచ్చారని తెలిపారు. వారి వాహనం ఆపి తనిఖీ చేయగా, బైక్ ట్యాంక్ కవర్‌లో గంజాయి లభించినట్లు చెప్పారు. గంజాయి ఎక్కడిదని ప్రశ్నించగా, వారు వారి అలవాటులో భాగంగా అప్పుడప్పుడు గంజాయి సేవిస్తామని చెప్పారని, దాని కోసం వచ్చారని తెలిపారని, మూడు ప్యాకెట్లలో వారి ముగ్గురికి సరిపడా గంజాయిని తీసుకు వచ్చారని, 1750 రూపాయల విలువజేసే సుమారు 70 గ్రాముల గంజాయిని వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిని అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించి, గంజాయి, బైక్‌ను సీజ్ చేసినట్లు చెప్పారు. నిందితులను పట్టుకోవడం కృషి చేసిన ఎస్ఐ వెంకట కృష్ణను, కానిస్టేబుల్ కృష్ణా రెడ్డి, భార్గవ్, పూర్ణ చందర్‌లను గోదావరిఖని ఏసిపి మడత రమేష్, టూటౌన్ సిఐ ప్రసాద రావు అభినందించారు.

### అదుపు తప్పి గుంతలోకి దూసుకెళ్లిన కారు

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం కండ్లపల్లి శంఖులపల్లి చౌరస్తా వద్ద ఆదివారం రోజున కారు అదుపు తప్పి రోడ్డు పక్కన గుంతలోకి దూసుకెళ్లింది. కారులో ఇద్దరు మహిళలు ఒక పురుషుడు ప్రయాణిస్తున్నారు. వీరు లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన వారిగా సమాచారం. ఒక మహిళకు కాలు విరుగగా ఇంకో మహిళ కారులో ఇరుక్కు పోగ మహిళను అతికష్టం మీద స్థానికులు బయటకు తీసారు. తీవ్ర గాయాలు పాలు అయిన ముగ్గురిని 108 వాహనంలో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ నాయకుల ధర్నాలు

కోరుట్ల, ప్రభాతవార్త .





బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కోరుట్ల పట్టణ బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాలం రైతు భరోసాను ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి దాటవేస్తున్నారన్నారు. రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని నిలదీయాలని కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు నిరసన చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో దారిశెట్టి రాజేష్, చీటి వెంకట్రావ్, ఫహీం, మోహన్‌రెడ్డిలతో పాటూ పలువురు బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మేడిపల్లిలో...

మేడిపల్లి : కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేతపై బీఆర్ఎస్ పార్టీ నిరసన రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాలం రైతు భరోసా ఎగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు నిరసన రైతులకు మద్దతుగా మేడిపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్తిరెడ్డి, ఎంపీటీసీ ఫోరం అ ధ్యక్షులు రవీందర్‌రావు, సింగిల్ విండో చైర్మెన్ రమేష్‌రెడ్డి, నాయకులు మకిలి దాసు, హైమద్, దేశవేని కృష్ణ, రమ్య, ఆదిరెడ్డి, కిసాన్‌గౌడ్, గంగాధరి, భూమారెడ్డి, నారాయణగౌడ్, రాజేందర్, రాజబోస్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కథలాపూర్‌లో...

కథలాపూర్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాల మేరకు వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ కేంద్రంలో ఆదివారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి, కిరణ్‌రావు, రవీందర్, సాయన్న, కిరణ్, సంజీవ్, తిరుజానీ, రమేష్, రాకేష్, గంగారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జలపతి, ముజీబ్, దేవేందర్‌రెడ్డి, గంగాదర్, నరేష్, అంజయ్య, అజయ్, మహేష్, రమేష్, లింబాద్రి, వెంకటస్వామి, కిరణ్, రాజ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి ఘన సన్మానం

రాయికల్, ప్రభాతవార్త



మండలంలోని శ్రీరాంనగర్ చెర్లకొండాపూర్ గ్రామాలకు నిధులు మంజూరీ చేయించిన జీవన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. గత పాలనలో కనీస గ్రామాల్లో రోడ్లు, ఇతర సమస్యలను పట్టించుకోలేదని, ఈ ప్రభుత్వంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చొరవ తీసుకొని గ్రామాల సమస్యలు రోడ్ల నిర్మాణాలకు ప్రభుత్వ ద్వారా నిధులు కేటాయించారన్నారు. మండలంలోని అల్లీపూర్ నుండి శ్రీరాంనగర్ ఎల్లమ్మ టెంపుల్ వరకు రూ. కోటి 50లక్షల నిధులు, చెర్లకొండాపూర్ నుండి మైతాపూర్ వరకు రూ. కోటి 86లక్షలు నిధులు రోడ్లకు మంజూరీ చేయించినందుకు ఎమ్మెల్సీని ఘనంగా సన్మానించారు.

## డ్యూటీ మీటింగ్‌కు ఎంపికైన ఎస్సై శ్యామ్‌రాజ్

**-రాష్ట్ర స్థాయిలో మేడిపల్లి ఎస్సై ప్రతిభ**

మేడిపల్లి, ప్రభాతవార్త




తెలంగాణ పోలీసుకు సంబంధించి జరిగిన మొట్టమొదటి డ్యూటీ మీటింగ్‌కు మేడిపల్లి ఎస్సై శ్యామ్‌రాజ్ ఎంపికయ్యారు. మొదటగా జిల్లా స్థాయి ఆ తర్వాత జోనల్ స్థాయి జరిగినటువంటి ఎగ్జామ్స్‌లో ప్రతిభ కనబరిచి ఆ తర్వాత రాష్ట్ర స్థాయిలో జరిగినటువంటి డ్యూటీ మీటికి జోన్ తరుపున జగిత్యాల జిల్లా నుండి మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో పాల్గొన్నాడు. ఈ డ్యూటీ మీట్‌లో రాష్ట్ర పోలీసులకు పలు ఇన్వెస్టిగేషన్‌లకు సంబంధించిన ఫింగర్ ప్రింట్, హ్యాండిల్ లిఫ్టింగ్, ప్యాకింగ్, ఫోరెన్సిక్ సైన్స్, మెడిసిన్, క్రిమినల్ లాస్‌కు సంబంధించిన పరీక్షల్లో జిల్లా తరుపున పాల్గొననున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని మహాత్మ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో 2000-01 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో స్థానిక ముక్కాస్ కన్వేషన్ హాల్‌లో ఆదివారం జరిగింది. ఆ విద్యాసంవత్సరంలో పూర్వ విద్యార్థులకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చేపట్టడం ఆనందంగా ఉందని, పూర్వ విద్యార్థులు తమ పిల్లలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం చిన్ననాటి మధుర క్షణాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, రమేష్, లక్ష్మీనారాయణ, విజయ్‌కుమార్, మనోహర్, లక్ష్మీప్రసన్న, శోభ, నిర్మల, సేనాపతి ప్రవీణ్, శ్రీపతి రమేష్‌లతో విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతాంగాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-పార్టీ మారిన ఎమ్మెల్యేలు రైతు భరోసాపై రైతులకు వివరణ ఇవ్వాలి**

**-జిల్లా పరిషత్ తొలి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



వర్షాకాలం రైతు భరోసాను ఎగ్గొట్టి రైతాంగాన్ని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై నిరసనగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహశీల్ చౌరస్తా వద్ద దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపిన జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి ఆదేశాల మేరకు రాష్ట్ర రైతాంగం పక్షాన పోరాటం చేయడం జరిగింది.ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడిపోయిన స్వల్ప విరామం లేకుండా గౌరవ కెటిఆర్ హరీష్‌రావు మాజీ సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు ప్రజాక్షేత్రంలో రైతుల పక్షాన ప్రజల పక్షాన పోరాటం చేస్తూ బిఆర్ఎస్‌పార్టీ అండగా నిలిచింది.రైతుబంధును రైతు భరోసాగా పేరు మార్చి 10 వేల నుండి 15 వేలు పెంచి భరోసా కల్పిస్తామన్నారు.కరోనా విపత్కర పరిస్థితిలో కూడా సంక్షేమ అభివృద్ధి ఆపకుండా నడిపిన ఘనత కెసిఆర్ ప్రభుత్వందేనన్నారు.ఉద్యోగులు,నిరుద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తూ నిరుద్యోగులపై లాఠీలు ఝులిపిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్‌చైర్మన్ హరిచరణ్‌రావు,జగిత్యాల మాజీ ఎఎంసి చైర్మన్ శీలం ప్రియాంకప్రవీణ్,బిఆర్ఎస్ పార్టీ అర్బన్,మండల అధ్యక్షుడు తుమ్మ గంగాధర్,ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ రావు,పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు,ఉపాధ్యాక్షుడు వొల్లెం మల్లేశం,రూరల్ మండల సమన్వయ కమిటీ సభ్యులు ఆనంద్‌రావు,మాజీ సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు,మండల యూత్ నాయకులు,పట్టణ యూత్ నాయకులు,బిఆర్ఎస్‌పార్టీ పట్టణ,మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల పాదయాత్రకు స్వాగతం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

ఆదిలాబాద్ జిల్లా నుంచి హైదరాబాద్ వరకు ప్రారంభించిన తెలంగాణ ఉద్యమకారుల పాదయాత్ర జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రవేశించిన సందర్భంగా వివిధ సంఘాల నాయకులు జగిత్యాలలో స్వాగతం పలికారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని టౌన్ హాల్ ఆవరణలో తెలంగాణ ఉద్యమ కారుల రాష్ట్ర అధ్యక్షుడు శ్రీశైలం,తదితర ఉద్యమకారులను బిసి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆరె మహేందర్,1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మలిదశ ఉద్యమ టీ ఉద్యోగుల జెఏసి చైర్మన్ హరి అశోక్‌కుమార్,జిల్లా బిసి నేత చింత గంగాధర్,తదితర తెలంగాణ ఉద్యమకారులు పుష్పగుచ్చంతో శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు.అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి అనంతరం ఉద్యమకారుల పాదయాత్ర కొండగట్టు మీదుగా వేములవాడ,సిరిసిల్ల పట్టణం సోమవారం చేరుకోనుందని పాదయాత్ర నాయకులు తెలిపారు.

## మంథనిలో ఘనంగా సంకష్టహర చతుర్థి వేడుకలు

మంథని - ప్రభాతవార్త



సంకష్టహార చతుర్థిని పురస్కరిం చుకుని పట్టణంలోని శ్రీ మహాగ ణపతి దేవాలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా గణపతి దేవాలయాన్ని పూలతో సుంద రంగా అలంకరించారు. తెల్లవారు జాము నుండే భక్తులు దేవాలయానికి వచ్చి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ రోజు స్వామివారికి పూజలు చేసి ఉపవాసదీక్ష చేస్తే మంచిదని భక్తుల నమ్మకం ఈ సందర్భంగా దేవాల యాన్ని పూజారులు పల్లి సంజీవ్, పల్లి రాము సుందరంగా ముస్తాబు చేశారు.

## రైతులకు వెంటనే రైతు భరోసా ఇవ్వాలి

మంథని - ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల పరిస్థితి దారుణంగా మారిందని రైతులకు నేటి వరకు రైతు భరోసా ఇవ్వలేదని వెంటనే రైతులకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మంథనిలో రాస్తారోకో నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన ఈ రాస్తారోకో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ రైతులకు కాం గ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చలేదని రైతు భరోసా రాలేదని, రుణమాఫీ కొంతమందికే వచ్చాయని వారు అన్నారు. ఎన్నికల సమయంలో చెప్పిన విధంగా 6 గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు తగరం శంకర్‌లాల్, మాజీ ఎంపిటిసి పెగడ శ్రీనివాస్, కనవేన శ్రీనివాస్ యాదవ్, ఆకుల రాజబాబు తదదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# విద్యార్థుల భవిష్యత్తు కోసం కళాశాలను తిరిగి ప్రారంభించాం

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త :



గత ప్రభుత్వ హయాంలో మూసివేసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి సంస్కృతాంధ్ర కళాశాలను విద్యార్థుల భవిష్యత్తు కోసం తిరిగి ప్రారంభించడం జరిగిందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ చొరవతో ఇటీవల పున:ప్రారంభించిన సంస్కృతాంధ్ర కళాశాలలో అవుట్‌సోర్సింగ్ ద్వారా నియమించబడిన అధ్యాపకులకు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియామకపత్రాలను ఆయన అందించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ గతంలో సంస్కృతాంధ్ర కళాశాలలో చదివిన విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత స్థాయిలో ఉన్నారని అలాంటి కళాశాలను గత ప్రభుత్వంలో మూసివేసే పరిస్థితి రావడం బాధకరమైన విషయమని పేర్కొన్నారు.కొప్పుల ఈశ్వర్ మంత్రిగా ఉన్నప్పటికీ కళాశాలను తెరిపించడంలో ఏ మాత్రం శ్రద్ధ వహించలేదని విమర్శించారు.సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం కళాశాలను పున:ప్రారంభించడం జరిగిందని,మంత్రులు శ్రీధర్‌బాబు,పొన్నం ప్రభాకర్,కొండ సురేఖతో పాటు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలు సహకరించారని పేర్కొన్నారు.మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బస్సు డిపో,రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు.కళాశాల పున:ప్రారంభం సందర్భంగా ఎసిడిపి నిధులతో రూ.5 లక్షలు వెచ్చించి మరమ్మత్తులు చేయించడం జరిగిందని,మంజూరు కాకుంటే తానే స్వయంగా భరించుకుంటానని పేర్కొన్నారు.ధర్మపురి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ వసతి గృహం ఏర్పాటు కోసం మండలంలోని నేరెళ్ల గ్రామ శివారున 25 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించడం జరిగిందని అన్నారు.విద్య,వైద్య మౌలిక వసతులు కల్పన కోసం ప్రభుత్వం పక్షాన తనవంతు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్,సెక్రెటరీ సంగనబట్ల రామకృష్ణయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్,చిలుముల లక్ష్మణ్,జక్కు రవీంధర్,చీపిరిశెట్టి రాజేష్,సింహరాశి ప్రసాద్, ఒజ్జల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

### బిఆర్ఎస్ నాయకులు నిరసనలు

వెల్గటూర్,ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని బిఆర్ఎస్‌పార్టీ నాయకులు అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు వానాకాలం సాగుకు రైతు భరోసా ఇచ్చేది లేదని అన్న వ్యాఖ్యలకు మండలంలో బిఆర్ఎస్ నాయకులు నిరసనలు చేపట్టారు.ఆదివారం వెల్గటూర్,ఎండపల్లి మండల కేంద్రాల్లో రాయపట్నం,కరీంనగర్ రాష్ట్ర రహదారిపై కాంగ్రెస్ డౌన్‌డౌన్ అంటూ కాంగ్రెస్ నిరంకుశ పాలన నశించాలి అని పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి.బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు నిరసనలు చేపడుతున్నామని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వానాకాలం సాగుకు రైతు భరోసా లేదని వ్యవసాయ శాఖ మంత్రి ప్రెస్‌మీట్‌ను పెట్టి చావు కబురు చల్లగా చెప్పినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తున్నదని అన్నారు.ఈ నిరసన



కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,రైతులు, ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంలో గల శ్రీరామ విద్యామందిర్ ఉన్నత పాఠశాలలో 2003-04 పదవ తరగతి చదివిన చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం రోజున గొల్లపల్లి మండల కేంద్రంలోని రెడ్డి సంఘ భవనంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా 20 సంవత్సరాల క్రితం ఒకే చోట చదువుకున్న చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు.ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఉదయం నుంచి సాయంకాలం వరకు తమ బాల్యమిత్రులతో ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులను గౌరవంగా శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ విద్యామందిర్,ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారావు,చంద్రమౌళి, లచ్చయ్య, రాజయ్య,గంగాధర్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేతపై బిఆర్ఎస్ శ్రేణుల నిరసన

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ,రైతు భరోసాపై అవలంభిస్తున్న విధానాలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం ఎదురుగా బిఆర్ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేస్తూ రోడ్డుపైన ధర్నా చేశాడు.వానాకాలం రైతు భరోసా నిదులు వెంటనే విధులు చేయాలని అన్నిరకాల సన్న వడ్లకు బోనస్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీపై,రైతు భరోసాపై ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని బిఆర్ఎస్ నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ టిఆర్ఎస్ నాయకులు కొలుముల రమణ,మెరుగు రాజేశం,నేరెళ్ల సుమన్,నరిమెట్ల సతీష్,నరపాక రవీంధర్,రవి,సుధాకర్,రవీంధర్,జక్కుల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కోసం వెళ్లే వారి సమస్యల కోసం ప్రత్యేక సెల్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలంలో ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారి సమస్యల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయడం జరిగింది.ప్రస్తుతం వారి వివరాలు ప్రభుత్వం సేకరించడం జరుగుతుంది.కాబట్టి గల్ఫ్‌లో ఉపాధి నిమిత్తం వెళ్లిన వారి వివరాలు,వారి కుటుంబ సభ్యుల వివరాలు ధరఖాస్తు ఫారం ఆధార్‌కార్డు జీరాక్స్ పాస్‌పోర్టు జిరాక్స్ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో గల్ఫ్ వెళ్లిన వారి పూర్తి వివరాలు వారి స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శికి ధరఖాస్తు పత్రాలు అందజేయాలని ప్రభుత్వం తెలిపింది.

# మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయ ఆవరణంలో ఆదివారం రోజున అన్ని గ్రామాల మున్నూరుకాపు సంఘ సభ్యులు ఆధ్వర్యంలో సంఘ మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు.ఈ ఎన్నికల్లో మున్నూరుకాపు మండల అధ్యక్షులుగా చిర్నేని(బదినేని) శేఖర్,గౌరవ అధ్యక్షులు జెగిశెట్టి శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా రామకిస్ట్ గంగాధర్,తాటి గంగాధర్,ప్రధాన కార్యదర్శి చుక్క జనార్థన్,కోశాధికారి సైండ్ల మల్లేశం,కార్యదర్శిలుగా గుర్నతం మల్లేశం,మ్యాడ మల్లేశం,కొల్లూరి ప్రభాకర్,సలహాదారులుగా మ్యాడా జనార్థన్,మెండు గంగాధర్,కార్యవర్గ సభ్యులుగా చిర్నేని నరేష్,సల్ల లక్ష్మణ్,పుదారి గణేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మున్నూరుకాపు సంఘం కులస్తులు తెలిపారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ మున్నూరుకాపు ఉన్నతికి కృషి చేస్తామని,మున్నూరుకాపు సంఘాల అభ్యున్నతికి పాటుపడుతామని మున్నూరుకాపులు ఐక్యంగా ఏకతాటిపై ఉండేలా కృషి చేస్తామని తెలిపారు.తమ ఎన్నికకు సహకరించినటువంటి మున్నూరుకాపు కుల బంధువులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల మున్నూరుకాపు కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పిఈటి జిల్లా టాపర్ అంకం శేఖర్‌కు ఘన సన్మానం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



గత నెలలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డిఎస్సీ ఫలితాల్లో పిఇటి జిల్లా టాపర్‌గా నిలిచిన గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన అంకం శేఖర్‌ను ఘనంగా సన్మానించిన పద్మశాలి సంఘం సభ్యులు,శేఖర్ పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూనే డిఎస్సీకి ప్రిపేర్ అవ్వగా గత నెలలో విడుదల చేసిన డిఎస్సీ ఫలితాల్లో పిఇటి జగిత్యాల జిల్లా టాపర్‌గా నిలిచాడు.ఈ సందర్భంగా శేఖర్‌ను సంఘ సభ్యుల సమక్షంలో పద్మశాలి సంఘ భవనంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత శేఖర్‌ను స్ఫూర్తిగా తీసుకొని లక్ష సాధన కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు చౌటపల్లి తిరుపతి,ప్రధాన కార్యదర్శి అందే లక్ష్మణ్,కోశాధికారి అంకం లింబాద్రి,మండల ప్రధాన కార్యదర్శి అంకం భూమయ్య,పట్టణ ఉపాధ్యక్షులు ఎలగందుల శంకర్,యువత అధ్యక్షులు అంకం రవి,సభ్యులు గూడూరు రాజన్న,అంకం అంజయ్య,గుండేటి సత్యనారాయణ,చౌటపల్లి తిరుపతి,గాజెంగి హనుమండ్లు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులు తక్షణమే విడుదల చేయాలి

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



రైతు భరోసా నిధుల విడుదల కొరకు మెట్‌పల్లి పట్టణ, మండల బీఆర్ఎస్ నాయకులు పట్టణంలోని పాత బస్టాండ్ ఆవరణలోని శాస్త్రీ చౌరస్తా ప్రధాన రహదారిపై ధర్నా చేశారు. బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు కోరుట్ల నియోజకవర్గ శాసన సభ్యులు కల్వకుంట్ల సంజయ్ ఆదేశాల మేరకు ఆదివారం కోరుట్ల నియోజకవర్గంలోని వివిధ పట్టణాలలో బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా మెట్‌పల్లి పట్టణంలో ధర్నా చేశారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను మరిచిపోతూ మాయ మాటలతో పబ్బం గడుపుతున్నారని, ఇకనైన రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేయాలని, వరికి బోనస్ ప్రకటించాలని, రెండు లక్షల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా తెలంగాణ రైతులందరికి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బోయినపెల్లి చంద్రశేఖర్ రావు, మెట్‌పల్లి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం రాజారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గడ్డం రాంరెడ్డి, పీఏడీఎస్ మెట్‌పల్లి వైస్‌చైర్మన్ గోపిడి జగన్మోహన్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్‌లు పీసు తిరుపతిరెడ్డి, బద్దం శేఖర్‌రెడ్డి, ఆకుల రాజారెడ్డి, నాయకులు ఆరేళ్ళ రాజగౌడ్, చౌట్‌పల్లి అంజయ్య, కౌన్సిలర్‌లు బంగారుకాళ్ళ కిషోర్, మొరపు గంగాధర్, నాయకులు ఒజ్జెల శ్రీనివాస్, మొరపు తేజ, మార్గం హన్మాండ్లు, భీమనాతి సత్యం, గజం రవి, బీఆర్ఎస్ నాయకులు పుల్ల జగన్ గౌడ్, తిరుపతి, డాకూరి వెంకటేష్, కోరెపు వెంకటేష్, డబ్బ గంగారెడ్డి, శోభన్‌రెడ్డి, ప్రణయ్, నరేష్, బర్ల అర్జున్, నల్ల భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

---

# పోలీసు త్యాగాలను గౌరవిద్దాం

**- సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నిరంజన్‌రెడ్డి**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

నేడు పోలీస్ అమరవీరులను స్మరించుకునే రోజు అని అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా పాటిస్తున్నామని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ పోలీసు త్యాగాలను గౌరవిద్దాం... పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకునే రోజుగా అక్టోబర్ 21వ తేదీని జరుపుతున్నామని అన్నారు. 1959 సంవత్సరంలో అక్టోబర్ 21వ తేదీన భారత సీఆర్‌పిఎఫ్ జవాన్‌లు 10 మంది విధులు నిర్వర్తిస్తుండగా చైనా దేశానికి సైనికులు భారీ సంఖ్యలో మన భారత దేశ సరిహద్దులోనికి చొచ్చుకువచ్చారని వారిని మన దేశానికి చెందిన 10 మంది పోలీసులు ధైర్యంతో ఎదిరించి, చివరి రక్తపు బొట్టు వరకు పోరాడి దేశం కోసం అశువులు భాశారని అన్నారు. అప్పుడు భారత దేశ రక్షణ కొరకు పోలీస్ ఉన్నతాధికారులు సమావేశమై ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన "పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం"గా పాటించాలని నిర్ణయించారన్నారు. అప్పటి నుండి నేటి వరకు దేశ వ్యాప్తంగా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నామని, అమర పోలీసుల వీర త్యాగాన్ని స్మరించుకొని వారి కుటుంబాలకు సానుభూతిని, సహకారాన్ని ప్రకటించి వారికి ఘనమైన నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. పోలీస్ విధి నిర్వహణ అనేది చాలా కష్టంతో కూడుకున్నదని ఇతర ఉద్యోగులు లాగా కొన్ని గంటలకు మాత్రమే పరిమితం కాదని ఇరవై నాలుగు గంటలు ఉద్యోగం చేసేది ఒక్క పోలీస్ అని అన్నారు. పోలీస్ లేని సమాజాన్ని ఊహించలేమని ప్రతి ఒక్కరు ఏ ఆపద వచ్చిన ఆశ్రయించేది పోలీసులనే అనేది గుర్తుంచుకోవాలన్నారు. ధనవంతుడు, సామాన్యుడు మొదలు పేదవాడి వరకు ప్రతి ఒక్కరు ప్రతి అవసరానికి సహాయం కోరేది పోలీసులనే అని, శత్రువుల నుంచి దేశాన్ని కాపాడేవారు పోలీసులే అని అన్నారు. శాంతి భద్రతలను అదుపులో పెట్టడం, నేరగాలని నియంత్రించడం పోలీసుల



కర్తవ్యమని, అంతర్గత భద్రత కాపడడంలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారన్నారు. ప్రపంచం మంతా నిద్రలో ఉంటే పోలీసులు మేల్కొని కాపల కాస్తుంటారని ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో జరుపుకునే పండుగలు, పబ్బాలన్ని వదిలేసి ప్రజల కోసం జీవించి, మరణించేది పోలీస్ అని అన్నారు. వారి త్యాగానికి సానుభూతి గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. పోలీస్ త్యాగాలను గుర్తించి ఆ త్యాగాలను స్మరించుకోవడం మన అందరి కర్తవ్యమని అన్నారు. పోలీసుల బాధ్యతలు నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వాహణలో నూతన ఉత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసుల అమరవీరుల సంస్మరణ దినం జరుపుకోవడం ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు.

---

# పెండింగ్ బిల్లులు డిఎలు మంజూరు చేయాలి : తపస్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య,బోయినిపల్లి ప్రసాద్‌రావులు డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక గీతా గ్రంథాలయంలో జరిపిన జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ అత్యవసరాల కోసం దాచుకున్న జిపిఎఫ్ మొత్తం సంపాదిత సెలవు మొత్తం మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు సప్లిమెంటరీ వేతనాల బిల్లులు ఏడాది కాలం దాటిన మంజూరు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.5 డిఎలు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు.రాష్ట్ర సహాధ్యాక్షుడు ఐల్నేని నరేందర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరారు.రాష్ట్ర ఉపాధ్యాక్షుడు రాజశేఖర్ మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని వారు పునరుద్దరించాలని కోరారు.రాష్ట్ర కార్యదర్శి రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో మిగిలిన ఉపాధ్యాయ ఖాళీలను మరో డిఎస్సీ ద్వారా భర్తీ చేయాలని కోరారు. జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు,రాష్ట్ర సలహా,ఉపాధ్యాక్షులు, కార్యదర్శి, బాధ్యులు,మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు,జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# బిసి జాగృతి సేవ ప్రధాన కార్యదర్శిగా గంగాధరి పూర్ణచందర్

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం బిసి జాగృతి సేవా ప్రధాన కార్యదర్శిగా కండ్లపల్లి గ్రామానికి చెందిన గంగాధర్ పూర్ణచందర్ ఎన్నికైనట్లు బిసి జాగృతి అధ్యక్షుడు నరేంధర్ తెలిపారు.ఈ సందర్బంగా గంగాధర్ పూర్ణచందర్ మాట్లాడుతూ బిసిల ఐక్యమత్యం కొనసాగాలని 50 శాతం బిసిల హక్కు రిజర్వేషన్లు సాధించుకోవాలని బిసిలు తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న పరిస్థితుల్లో రాజ్యాధికారం రాజకీయంగా బిసిలకు ముందుండాలని అందుకోసం కృషి చేస్తానని తెలిపారు.తన ఎన్నికలకు సహకరించిన బిసి పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

## మోసపూరిత వాగ్దానాలతోనే కాంగ్రెస్ అధికారం

ఇనుగుర్తి,అక్టోబర్ 20, ప్రభాతవార్త:

మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న అన్నారు.వర్షాకాలం రైతు భరోసాను కాంగ్రెస్ ప్రభుత్వం ఎగొట్టినందుకు నిరసనగా భస్టాండ్ సెంటర్లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు వర్షాకాలం పూర్తి ఐనప్పటికి రైతు భరోసా ఇవ్వకుండా.రైతు భరోసాపై మాట మార్చి రైతులను మోసం చేస్తుందన్నారు.ఎన్నికలప్పుడు ఇచ్చిన 6హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

---

# మెట్‌పల్లి వార్త

**ఇబ్రహీంపట్నం, మల్లాపూర్**

## ఉపాధ్యాయుడి కుటుంబానికి చేయూత

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



పిఆర్‌టియుటిఎస్ క్రియాశీల సభ్యులు మండలంలోని జగ్గాసాగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోగుల రవిబాబు ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా ఆయన కుటుంబానికి ఉపాధ్యాయ నేతలు ఆదివార ఆర్థిక సహాయం చేసి చేయూతనిచ్చారు. ఈ సందర్భంగా ఆర్మూర్ పట్టణంలో రవిబాబు సతీమణి మంజులకు రూ.1,00,000/- (ఒక లక్ష రూపాయలు) చెక్కును పిఆర్‌టియుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్‌రావు, యాళ్ళ అమర్‌నాథ్‌రెడ్డిలు అందించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గంగప్రసాద్, బాలకిషన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చిన్నయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మల్లారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేణుగోపాల్, రాష్ట్ర కార్యదర్శులు సుధాకర్, లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ ఆలయానికి ట్రాక్టర్ యూనియన్ విరాళం

మెట్‌పల్లి, ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని పాటిమీది తండాలో సేవాలాల్ ఆలయానికి ఆత్మకూర్ హనుమాన్ ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో రూ. 10 వేలు ఆదివారం విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు దుద్దుల తిరుపతి, యేలేటి లింగారెడ్డి, సభ్యులు జీవన్‌రెడ్డి, మున్నా, ఎల్లయ్య, సాగర్, తండా వాసులు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో ఉచిత దంత వైద్య శిబిరం

గొల్లపల్లి,ప్రభాతవార్త :

యువ సబర్మతి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ గొల్లపల్లి వారి ఆధ్వర్యంలో స్వాతి దంత వైద్యశాల వారిచే గొల్లపల్లి గ్రామ ప్రజలకు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది.సుమారు 60 మందికి దంత సంబంధిత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు.ఈ కార్యక్రమంలో దంత వైద్య నిపుణులు డా.స్వాతి,ఆసుపత్రి సిబ్బంది,యువజన సంఘ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# జూలపల్లిలో రైతులకు మద్దతుగా ధర్నా

- డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత
- పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్

జూలపల్లి,ప్రభాతవార్త :





జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేసి, అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రఘువీరసింగ్ మాట్లాడుతూ 2023 అసెంబ్లీ సాధారణ ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ రైతాంగానికి నిర్ణీత గడువులోపు రెండు లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తానని, పదిహాను వేల రూపాయల రైతు భరోసా అందిస్తానని, రైతు కూలీలకు నెలవారీగా ప్రభుత్వం ద్వారా డబ్బులు చెల్లిస్తానని, అన్ని రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తానని, ఎస్సారెస్పీ ద్వారా పంటలకు నిర్ణీత సమయంలో సరిపడా సాగునీరు అందిస్తానని, ఇలా అనేక రకాల అబద్దపు హామీలతో తెలంగాణ రైతాంగాన్ని, ఓటర్లను మోసం చేసిన రేవంత్‌రెడ్డి అధికారం సాధించుకున్న తర్వాత వాటిని తూచా తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత వదిలేసి ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తూ హామీలన్నీ తుంగలో తొక్కి తెలంగాణ రైతాంగాన్ని నడ్డివిరిచే కార్యక్రమం చేస్తుందని దుయ్యబట్టారు. తదనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన చట్టబద్ధమైన రాజ్యాంగం మీద ప్రమాణం చేసి గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డి తన మేనిఫెస్టో ద్వారా హామీలు అమలు చేస్తానని ఓట్లను కొల్లగొట్టి తిరిగి మాట మార్చిన సీఎం రేవంత్‌రెడ్డి కళ్ళు తెరవాలని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూసుకుంట్ల రమాదేవి- రాంగోపాల్‌రెడ్డి, లోక రవీందర్‌రెడ్డి, లాల్ మొహ మ్మద్, పొలగాని సతీష్, చొప్పరి శేఖర్, కన్నం రమేష్, పూరెల్ల గంగయ్య, కత్తెర్ల శ్రీనివాస్, గొడిసెల రవి, తొగరి శ్రీనివాస్, రాజేశ్వరరావు, సంకెండ్ల లక్ష్మణ్, మెండ మల్లేశం, మేర శ్రీనివాస్, ఎండి అంకూస్, బాణాల కొంరయ్య, ఎండి తాజోద్దీన్, ఎండి అబ్బుమియా, ఆఫీస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

ఎలిగేడు,ప్రభాతవార్త :

అమలుకు నోచుకోని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇస్తామని రైతులను మోసం చేసిందని ఎలిగేడు మాజీ ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డిలు అన్నారు. ఆదివారం రైతు భరోసా 15000 అందిస్తామన్న హామిని కాంగ్రెస్ నిలబెట్టుకోకపోవడంతో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు లక్షల రుణమాఫీ చేశామని స్థానిక ఎమ్మెల్యే సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులకు రుణమాఫీ కాక ఆఫీసుల చుట్టూ తిరిగిన ఎవరూ పట్టించుకోవడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల పేరా రైతు భరోసా ఎగ్గొట్టడానికి చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ కొండయ్య, నాయకులు బాపయ్య, బాసంపల్లి వినోద్, నాతరి పోచయ్య, కవ్వంపల్లి నారాయణ, సాయి, సతీష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పిలుపుమేరకు మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్ చౌరస్తా లో రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ మాట్లాడుతూ దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో మాత్రం విఫలమైందన్నారు. వానకాల పంటకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు అందిస్తామని చెప్పి స్వయాన వ్యవసాయశాఖ మంత్రి నిన్న ఈ పంటకు రైతుబంధు ఇవ్వలేమని ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులకు రైతుబంధు కింద ప్రతి సీజన్‌కు ఎకరాకు 5 వేలు అందించిన ఘనత కేసీఆర్ కి దక్కుతుందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులుకు ఆంక్షలు పెడుతూ రైతులను ఇబ్బంది గురి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వ స్పందించి రైతు భరోసా అందించాలని లేకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనెటి సంపత్, నిదానపురం దేవయ్య, పుప్పల నాగార్జున్‌రావు, జక్కే రవీందర్, కొల్లూరు రాయమల్లు, గోనే శ్యామ్, ఆకుల వివేక్‌స్వామి పటేల్, జెట్టి దేవన్న, మాదాసి చందు, నూనేటి కుమార్, కూకట్ల నవీన్, కాదురు సతీష్, గొడుగు మల్లయ్య, నరేడ్ల సదానందం, ధర్మల రవి, తాత సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌వోసి చెక్కును అందించిన ఎమ్మెల్యే చింతకుంట

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన బాలసాని స్నిగ్ద అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌తో చికిత్స పొందుతుండగా నిరుపేద కుటుంబం కావడంతో ఆసుపత్రి ఖర్చులకోసం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును సంప్రదించగా వెంటనే స్పందించి రెండు లక్షల ఎల్ఓసి చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ బూర్ల సత్యనారాయణ, బూర్ల సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

బుగ్గారం,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో చెందిన విలాసాగర్ రవి, సిరికొండ గ్రామానికి చెందిన పంచిత లక్ష్మణ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలియడంతో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. వారితో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్, ఉపాధ్యాక్షుడు నగునూరి నర్సా గౌడ్, కాంగ్రెస్‌నాయకులు కార్యకర్తలు తదితరలున్నారు.






## పేద అనారోగ్య బాధితులకు వరం సిఎంఆర్ఎఫ్

కొనరావుపేట, ప్రభాతవార్త.



పేద అనారోగ్య బాధితులకు వరం సిఎంఆర్ఎఫ్ అని కాంగ్రెస్ నాయకులు వీరబోయిన తిరుపతి అన్నారు. మండలంలోని కొలనూర్ గ్రామానికి చెందిన పెద్ది భాను చందర్‌కు 14,500 రూపాయల, మెరుగు నర్సయ్యకు 11వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా, ఆదివారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలిచే ప్రభుత్వమని, ఇప్పటికే అర్హులందరికీ ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరిగిందని తెలిపారు. చెక్కులను మంజూరు చేయించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు లబ్ధిదారుల పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బొలగం కమలాకర్, నాయకులు నూగురి గణేష్, మెరుగు చందు, వీరబోయిన రాజయ్య, చంద్రయ్య, వెంకటేశం, శ్రీనివాస్, దేవరాజు, కనకయ్య, పరశురాములు తదితరులున్నారు.

## బిఆర్ఎస్ అధ్వర్యంలో నిరసన

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రైతులకు రైతు భరోస అందించాలని బిఆర్ ఎస్ నాయకులు నిరసన కార్యాక్రమాలు చంద్రపేట రైతు వేదిక ఎదురుగా నిరసన ధర్న ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. రైతు భరోస ఖరీప్ సీజన్ వరి ధాన్యం కోతలకు వచ్చిన రైతు భరోస అందలేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే రైతు భరస అందించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్ కేటిఆర్ పిలుపు మేరకు అన్ని మండలాలలో రైతు భరసా నిరసన ధర్నలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజిరెడ్డి, మ్యాన రవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల రాస్తారోకో

బుగ్గారం,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం ఎక్స్ రోడ్డు వద్ద బిఆర్ఎస్



నాయకులు రాస్తారోకో నిర్వహించారు. రైతు రుణమాఫీ రైతు భరోసా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బుగ్గారం మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బుగ్గారం ఎక్స్‌రోడ్డు వద్ద రైతులకు మద్దతుగా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గాలిపల్లి మహేష్ మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ రైతు భరోసా విషయంలో ఎలాంటి అన్యాయం జరిగిన టిఆర్ఎస్ పార్టీ రైతులకు మద్దతుగా నిలుస్తుందని అన్నారు. రాస్తారోకోలో పాల్గొన్న నాయకులు బిఆర్ఎస్ నాయకులు మూల శ్రీనివాస్, సీర్నేని మల్లేశం, దశరధి పూర్ణచందర్, కట్ట రాజేంధర్, పొన్నం సత్తయ్య, పలువురు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## జగిత్యాల నుండి ముంబై వెళ్లే రైలు పున:ప్రారంభం

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ గ్రామం లింగపేట రైల్వే స్టేషన్ నుండి ముంబై దాదర్ వరకు ప్రతి బుధవారం సాయంత్రం 05.46 నిమిషాలకు రైలు మరల ప్రారం భమైంది. జగిత్యాల పరిసన ప్రాంత ప్రజలు దీన్ని సద్విని యోగం చేసుకోగలరు అని ఈ రైలు గురువారం మద్యాహ్నం 1.25 కు చేరుకుంటుంది. ఇదే రైలు తిరిగి గురువారం ముంబై (దాదర్) నుండి మద్యాహ్నం 03.25 నిమిషాలకు బయలుదేరి శుక్రవారం ఉదయం 11.49 నిమిషాలకు జగిత్యాలకు చేరుకుంటుందని తెలిపారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

- ఆసక్తి ఉన్న క్రీడాకారులకు సహకారం - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్





**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** క్రీడలతో మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో ఆదివారం రాజన్న సిరిసిల్ల ప్రీమియం సీజన్ 2 కాంగ్రెస్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రధానోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడా పోటీల నిర్వహణ వల్ల మానసిక ఉల్లాసంతోపాటు ఇతర ప్రాంతాల ప్రజలతో స్నేహబావం పెరగడానికి ఉపయోగపడుతుందన్నారు. క్రీడలు అంటే ప్రత్యేక ఆసక్తితో వాలీబాల్ పోటీలలో పాల్గొని మంచి బహుమతులను తాను సాదించానని తెలిపారు. యువత కబడ్డీ, కోకో, వాలీబాల్ తదితర అన్ని రకాల క్రీడల వైపు ఆసక్తి చూపించాలని వారికి ఆసక్తి చూపించాలని వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. యువత సన్మార్గంలో నడిచేందుకు గంజాయి రహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. 2036 ఒలింపిక్స్ నాటికి తెలంగాణ నుంచి పతకాలు సాదించాలని ప్రభుత్వం క్రీడా జ్యోతి పాలసీని రూపొందిస్తుందని ఆయన తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో స్పోర్ట్స్ యూనివర్సిటిని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అద్యక్షుడు చొప్పదండి ప్రకాష్, నాయకులు ఎల్లె లక్ష్మీనారాయణ, పూర్మాణి లింగారెడ్డి, వైద్యశివప్రసాద్, గడ్డం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి శ్రీ నాగేంద్ర స్వామి దేవాలయంలో ఐఏఎస్‌ల ప్రత్యేక పూజలు



**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** హుజురాబాద్ మున్సిపల్ పరిధీలోని కొత్తపల్లిలోని నవగ్రహ సహిత శ్రీ నాగేంద్ర స్వామి దేవాలయంలో కరీంనగర్, అమరావతికి చెందిన ఐఏఎస్ మిత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తపల్లి నాగేంద్ర స్వామి దేవాలయం మహిమల గురించి తెలుసుకున్న ఇద్దరు ఐఏఎస్ అధికారులు ఆలయాన్ని సందర్శించగా ఆలయ ప్రధాన పూజారి పందిళ్ళ భాస్కర్ శర్మ వారికి ప్రత్యేక పూర్ణకుంభంతో స్వాగతం పలికి నవగ్రహ పూజలు, దోష నివారణ పూజలు, పుట్ట పూజ, నవరసాభిషేకం, కుంకుమ పూజలు తదితర ప్రత్యేక పూజలు వారిచే చేయించారు. ఆలయ ప్రత్యేకతను తెలుసుకోని తామే వచ్చినట్లు ఈ సందర్భంగా ఐఏఎస్ లు వివరించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ఆలయ సమీపంలో కళ్యాణ మండపం కావాలని వారిని కోరగా సంబంధిత మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో ఎస్టిమేషన్ వేసి ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. సుమారు గంటపాటు ఐఏఎస్ లు ఆలయంలో పూజలు నిర్వహించారు. వారి వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# హారికృష్ణ కు ప్రతిష్టాత్మక ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2024



**కమలాపూర్, ప్రభాత వార్త:** తెలంగాణ రికగ్నైసేడ్, స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మ) కమలాపూర్ లోని విశ్వభారతి హైస్కూల్ కు చెందిన ఉపాధ్యాయుడు హరికృష్ణకు 2024 ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ప్రధానం చేసింది. కమలాపూర్‌లోని విశ్వ భారతి హైస్కూల్ కు చెందిన యోగ్యత కలిగిన విద్యావేత్త, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2024 ను ప్రధానం చేసింది. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు ఉపాధ్యాయుని అచంచలమైన అంకితభావానికి అవిశ్రాంతమైన కృషికి, విద్యలో శ్రేష్టత కు నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం. అవార్డు గెలుచుకున్న ఉపాధ్యాయుడు హరికృష్ణ వినయం, కృతజ్ఞతతో అకాడమిక్ ఎక్సలెన్స్ కు అనుకూలమైన వాతావరణాన్ని పెంపొందించడంలో విశ్వభారతి హైస్కూల్ యాజమాన్యం ప్రత్యేకంగా మధు, రాజు లకు కీలక పాత్రను సూచించారు. హరికృష్ణకు అవార్డు రావాడానికి మద్దతు తెలిపిన విశ్వ భారతి హైస్కూల్ యాజమాన్యం, తోటి అధ్యాపకులకు హరికృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రశంస ఉపాధ్యాయుని వ్యక్తిగత విజయాలను గౌరవించడమే కాకుండా అసాధారణమైన విద్యను అందించడంలో పాఠశాల యొక్క తిరుగులేని నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. టీమ్ యొక్క బెస్ట్ టీచర్ అవార్డు అనేది శ్రేష్టత కోసం కృషి చేసేందుకు, వారి విద్యార్థుల జీవితాల పై శాశ్వత ప్రభావాన్ని చూపేందుకు అధ్యాపకులకు ప్రేరణగా నిలుస్తుంది. అకాడమిక్ ఎక్సలెన్స్‌ని ప్రోత్సహించినందుకు, విద్యకు అత్యుత్తమ సేవలను గుర్తించినందుకు అవార్డు గెలుచుకున్న ఉపాధ్యాయుడు, హరికృష్ణవిశ్వభారతి హైస్కూల్ మేనేజ్‌మెంట్ అభినందనలు తెలిపారు.

# రైతు భరోసా పై నిరసన.. సిఎం దిష్టిబొమ్మ దగ్ధం

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండల కేంద్రంలోని బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, అదే విధంగా వానకాలం రైతు భరోసా ఇవ్వనందుకు నిరసన తెలిపి సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.... వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటిఆర్ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ ప్రజలను వంచిస్తుంది కాబట్టి రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ను ఇవ్వకుండా కాలయాపన చేసి ఇప్పుడు రైతు భరోసాను ఎగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసన తెలుపుతూ సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ జడ్‌పిటిసి గంట రాములు యాదవ్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, గ్రామశాఖ బిఆర్‌ఎస్ అధ్యక్షులు పోలోజు రమేష్, నాయకులు ఆలయ కమిటి మాజీ డైరెక్టర్లు కనికిరెడ్డి సతీష్, ఆరెల్లి మొండయ్య, ఏఎంసి మాజీ డైరెక్టర్ బోడకుంట నరేష్, వేల్పుల ఐలయ్య, బోగే సదానందం, బోడకుంట మహేందర్, బుద్దె పోశెట్టి, పలకల నరసింహ రెడ్డి, రావుల స్వామి, మారెళ్ళ రవి, రాయిళ్ళ రాజేశం, రౌతు జలపతి, సూత్రాల శ్రావణ్, రాచర్ల కుమార్, గడ్డం శ్యామ్, మధ్యల శ్రీనివాస్, కొంద్ర రవి, వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




**చందుర్తి, ప్రభాతవార్త:** ప్రజారోగ్యంపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో పలువురికి మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ చందుర్తి మండల పరిధిలో పలువురికి 11 లక్షల 86వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మంజూరు అయ్యాయని అన్నారు. ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి 10లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. అలాగే మెరుగైన వైద్యం కొరకు ఎల్‌ఓసిలను కూడా మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మాజీ జడ్పీటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు గణేష్, బొజ్జ మల్లేశం, కనకరాజు, గొట్టె ప్రభాకర్, నాగం రాజ మల్లయ్య, సంతపురి బాలు, గంట మల్లేశం, ప్రసాద్, సలీం తదితరులున్నారు.

# ఉద్యోగుల పట్ల సింగరేణి యాజమాన్యం, వైద్యులు ఎన్నడూ నిర్లక్ష్యం చేయరు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఉద్యోగుల ఆరోగ్యం పట్ల సింగరేణి యాజమాన్యం, వైద్యులు ఎన్నడూ నిర్లక్ష్యం చేరని ఆర్జీ 1 యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొంది. సింగరేణి ఆర్జీ 1 ఏరియా ఆసుపత్రిలో ఈ నెల 19న శ్రీరాంపూర్ ఓసిపి హెడ్ ఓవర్ మెన్ కుక్కల సురేష్ చాతిలో నొప్పితే ఏరియా ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యాడని, అతనికి మొదట ప్రథమ చికిత్స డాక్టర్లు ప్రథమ చికిత్స అందించారని, అనంతరం జనరల్ ఫిజిషియన్ పరీక్షించి ఈసిజి తీసి గుండె నొప్పికి సంబంధించిన మార్పులున్నాయని, పేషంట్‌కు, అతని కుటుంబ సభ్యులకు కండిషన్ పూర్తిగా వివరించడం జరిగిందని, అతనికి త్వరగా మెరుగైన ట్రీట్మెంట్ అందించడం కోసం కరీంనగర్‌లో కార్డియాలిస్ట్, క్యాథల్యాబ్ సదుపాయం ఉన్న ఆసుపత్రి గోల్డెన్ హవర్‌లో ట్రీట్మెంట అందించడం కోసం రిఫరల్ చేయడం జరిగిందని, కానీ పేషంట్ డాక్టర్ ఇచ్చిన సలహాలను పాటించకుండా తనకు ఈ నెల 16వ తేదీన హైదరాబాద్‌లో ట్రీట్మెంట్ చేసిన డాక్టర్‌కు ఫోన్ ద్వారా సంప్రదించి రిఫరల్‌కు వెళ్లడం నిరాకరించాడని, డాక్టర్ మాటలను వినకుండా ఆలస్యం చేశారని, తదుపరి మరల పరీక్షించి కేర్ ఆసుపత్రికి రిఫరల్‌చేయడం జరిగిందని, కానీ అప్పటికి కూడా వెళ్లలేదని, అతని ఆరోగ్య పరిస్థితిని మరల ఫిజిషియన్ పరిశీలించి ఆరోగ్య పరిస్థితి విషమిస్తుందని కుటుంబ సభ్యులకు తెలియజేసి అంబులెన్స్‌లో ట్రీట్మెంట్ కోసం ఏరియా ఆసుపత్రి స్టాఫ్‌తో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు పంపించడం జరిగిందని, మార్గం మధ్యలో పేషంట్ పరిస్థితి బాగా క్షీణించిందని, దీన్ని గమనించి తిరిగి ఏరియా ఆసుపత్రిక ఇతీసుకు వచ్చారని, ఏరియా ఆసుపత్రిలో సిపిఆర్, అవసరమగు చికిత్సలు చేసిన కూడా ప్రయోజనం లేకుండా పోయిందని తెలిపింది. ఈ సంఘటనలో వైద్యం అందించే విషయంలో ఏరియా ఆసుపత్రి వైద్యుల తరుపున ఎలాంటి నిర్లక్ష్యం వహించలేదని, ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా ఉండాలంటే ఉద్యోగి గాని, వారి కుటుంబ సభ్యులు గానీ సింగరేణి డాక్టర్ల సలహాలు, సూచనలు పాటించాలని సూచించింది.

# పెద్దపల్లి జాయింట్ కలెక్టర్‌కు సన్మానం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జాయింట్ కలెక్టర్ జివి. శ్యాంప్రసాద్ లాల్‌ను టివి, రేడియో, జానపద గాయకులు, హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేష్ ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, జా క్షపిక అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు అయిలేని సంజీవ రెడ్డి, కాల్వల ఎల్లయ్య తదితరులున్నారు.



## జాతీయ సాహస శిబిరానికి ఎంపికైన హర్షిత

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** హిమచల్‌ప్రదేశ్‌లోని అటల్‌బిహారివాజ్‌పేయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటేన్ రింగ్ అండ్ అలెడ్ స్పోర్ట్స్, నార్కండ సెంటర్‌లో ఈ నెల 22 నుంచి 31 వరకు జరిగే జాతీయ సాహస శిబిరానికి అల్ఫోర్స్ మహిళా డిగ్రీ అండ్ పిజి కళాశాలలో చదువుతున్న వాలంటీర్ హర్షిత ఎంపికయ్యారు ఈ సందర్భంగా కళాశాల ఏర్పాటు చేసిన సమావేశంలో కరెస్పాండెంట్ వి రవీందర్‌రెడ్డి అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో తోడ్పడుతుందని, మంచి క్రమశిక్షణ అలవడుతుందని, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోళి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు బి.అనిల్, యన్.రజిత, అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.








## బ్లూబెల్స్ పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలోని బ్లూబెల్స్ పాఠశాల ఆదివారం లీడ్ కరిక్యులంలో భాగంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. యూకేజీ నుంచి 5వ తరగతి వరకు దాదాపు 400 మందికి పైగా విద్యార్థులు వివిధ రకాల వర్కింగ్ మోడల్స్ చార్టులు తయారు చేశారు. ప్రతి తరగతి నుంచి దాదాపు 70కి పైగా నమూనాలు ప్రదర్శించారు. యూకేజీ నుంచి ఐదు వరకు బోధించు 15 మంది ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు మదిరిపాటం బోధించారు. నిత్యం మనం ఉపయోగించే వస్తువులు వాటి ఉపయోగాలు, ఆరోగ్యకరమైన ఆహారం తినడం వల్ల కలిగే లాభాలు, జంక్ ఫుడ్ తినడం వల్ల కలిగే నష్టాలు వాటి వల్ల వచ్చే అనారోగ్య సమస్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కే అశోక్ రెడ్డి(క్వాలిటీ కోఆర్డినేటర్), సిహెచ్.జైపాల్‌రెడ్డి(డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్), కేవస్ అనంత చారి(సైన్స్ రిసోర్స్ పర్సన్ అడ్ రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు),బి. సురేందర్ రెడ్డి, కే సుధాకర్ రెడ్డి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## క్రీడ రంగానికి అధిక ప్రాధాన్యత

### అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా॥ వి. నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తానని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అసభ్యర్థి అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఓ సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆయన పీఈటీల నుంచి పీడీలుగా పదోన్నతులు పొందిన జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సదర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే ఉత్తర తెలంగాణ కేంద్రం అతిపెద్ద స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని వ్యాయామ ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. క్రీడా రంగానికి అధిక ప్రాధ్యానత నిస్తూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న మెరికల్లాంటి క్రీడాకారులకు ప్రోత్సాహాలు అందజేస్తూ ఉత్తమ క్రీడాకారులను వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నానని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు చట్టసభల్లో పోరాడుతానని అన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి ఖోఖో పోటీలను ప్రారంభించిన సుడా చైర్మన్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ స్టేడియంలో జరిగిన అండర్ 18 ఖోఖో ఛాంపియన్‌షిప్ క్రీడా పోటీలను సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఉమ్మడి జిల్లా ఖోఖో క్రీడా పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి తోడ్పాటు నందిస్తాయని అన్నారు. త్వరలో క్రీడా యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేయబోతుందని తెలిపారు. కరీంనగర్ జిల్లా ఖ్యాతిని ఖోఖో విభాగంలో అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయాలని కోరారు.



## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** ప్రపంచ క్రీడల్లో క్రికెట్‌కు ప్రత్యేక స్థానం ఉన్నదని, చాలా మంది క్రికెట్‌ను ఆడటానికి ఆసక్తి చూపుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా॥ నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లి అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు విద్యార్థులు యస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ చాటి ప్రశంస పత్రాలు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభకు ఆయన హాజరై మాట్లాడుతూ యస్‌జిఎఫ్ వారు పలు టోర్నమెంట్లు నిర్వహణ చూడడమే కాకుండా వారిని సరైన పద్ధతిలో అమలుపర్చేలా పలు నియమఇబంధనలు తెలుపుతొందని అన్నారు. ఇటీవల కాలంలో జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో యస్‌జిఎఫ్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన యన్. సుమెద్, యన్.ప్రద్యుమ్నులు ప్రశంసా పత్రాలను సాధించారని హర్షం వ్యక్త చేశారు. ఈ కార్యక్రమలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు నిరసన

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ వక్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ఆధ్యక్షతన రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతుభరోసా ఎగగొట్టిన కాగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్ రావు, నగర బిఆర్ఎస్ పార్టీ లధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ శాసన మండలి సభ్యుడు నారదాసు లక్ష్మన్ రావు, మాజీ సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవిందర్ సింగ్, కరీంనగర్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థల చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ రూరల్ మండల ఆధ్యక్షుడు పెండ్యాల శ్యామ్ సుందర్ రెడ్డి, కార్యకర్తలు, రైతులు పెద్దఎత్తున పాలొన్నారు.




## జిఎస్ఎఫ్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో విజేతలుగా తేజస్ జూనియర్ కళాశాల, డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా స్థాయి జిఎస్ఎఫ్ అండర్ 19 అథ్లెటిక్స్ పోటీలలో తేజస్ జూనియర్ కళాశాల, డిఫెన్స్ అకాడమీ (కొత్తపల్లి) నుంచి విజేతలు నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల చైర్మన్ సిహెచ్ సతీష్ రావు అభినందించారు. ఈ పోటీల్లో ఎంపికైన విద్యార్థులు ఎమ్. ప్రేమ్ కుమార్ అండర్ 19 విభాగంలో 800 మీటర్స్ పరుగు పందెం, షాట్ పుట్ మొదటి స్థానం, పి.సంతోష్ అండర్ 19 విభాగంలో 200 మీటర్స్‌లో మొదటి స్థానం, బి. రాజు అండర్ 19 విభాగంలో 1500 మీటర్స్‌లో మొదటి స్థానం, ఎ వేదాంత్ అండర్ 19 విభాగంలో 400 మీటర్స్‌లో తృతీయ స్థానంలో నిలిచారు.



# మాదిగ ప్రొఫెసర్లు.. ఉన్నత పదువులు పొందడం హర్షనీయం..

### ఎమ్మార్పీఎస్ జాతీయనేత రుద్రరాం..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

మందకృష్ణ మాదిగ ఎస్సి కులాలలో వర్గీకరణ చేసి, అనగారిన ఉప కులాలకు సముచిత న్యాయం చేయాలన్న సంకల్పంతో 40ఏళ్లుగా కొనసాగిన సుదీర్ఘ పోరాటం నేడు ఫలాలను ఇస్తున్నదని, అందులో భాగంగానే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సమర్ధులైన మాదిగ ప్రొఫెసర్లు ఉన్నత పదువులు పొందడం హర్షనీయమని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం ఆదివారం హుజురాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా రుద్రారపు రాంచ ంద్రం మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయంతో పాటు ఇతర విశ్వవిద్యాలయాలలో తెలంగాణలో అధిక జనాభా కల్గి ఉన్న మాదిగ జాతిలో సమర్ధుడైన ప్రొఫెసర్లను ఉపకులాధిపతిగా నియమించాలని ఉన్నత విద్యా మండలిలో సరైన ప్రాతినిథ్యం ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ చేసిన సుదీర్ఘ పోరాట ఫలితంగా వందేళ్ల చరిత్ర కల్గిన ఉస్మానియా విశ్వవిద్యాలయానికి మొదటి దళిత విసిగా ప్రొఫెసర్ కుమార్ మొలుగురంను అదే విధంగా ఉద్యమాల ఉపాధ్యాయుడు ప్రొఫెసర్ ఇటుకాల పురుషోత్తంను ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్‌గా నియమించడం మాదిగ జాతికి దక్కిన అరుదైన గౌరవమని, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు



రాంచంద్రం అన్నారు. ఈ రోజు చట్టసభల్లో మాదిగలకు దక్కుతున్న ఉన్నతమైన సదవకాశాలకు మందకృష్ణ మాదిగ ఉద్యమ ఫలితమే అన్న విషయాన్ని చెప్పకతప్పదని రాంచంద్రం మందకృష్ణను కొనియాడారు. అదే విధంగా ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం హర్యానాలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి వర్గీకరణకు ఆమోదం తెలిపి, అమలు చేస్తున్న తీరులాగానే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎస్సి వర్గీకరణను వెంటనే అమలు చేయాలని రుద్రారపు రాంచంద్రం ఈ సమావేశంలో విజ్ఞప్తి చేసారు. ఈ విలేకరుల సమావేశంలో మహాజనం సోషలిస్టు పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తునికి సంపత్, మోరే సతీష్, కొడూరి సమ్మయ్య, అందాసి నారయణ, తాళ్లపల్లి మధుకర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.




## నూతన కార్యవర్గం ఎన్నిక

గోదావరిఖని, ప్రభాతవార్త.



వాటర్ ప్యూరిఫైడ్ సేల్స్ అండ్ సర్వీసెస్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా తోడేటి శంకర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా వాటర్ ప్యూరిఫైడ్ సేల్స్ అండ్ సర్వీస్ అసోసియేషన్ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ జిల్లా అధ్యక్షులుగా తోడేటి శంకర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా తొవిటి శ్రీధర్, మంతెన శేఖర్ బాబు, ప్రధాన కార్యదర్శిగా పేరాల రవి, సంయుక్త కార్యదర్శిగా సామారపు రాజశేఖర్, కోశాధికారిగా ఆరెపల్లి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు దాడి శ్యాం కుమార , రాతి సురేందర్, బిటుకూరి కుమార్, రాయి శెట్టి శివ కుమార్, మామిడి కిరణ్ కుమార్, సుంకరి రమేష్, డాకూరి సందీప్ రెడ్డిలు ఎన్నికయ్యారు. నూతన కమిటీకి జిల్లా వ్యాప్తంగా ఉన్న వాటర్ ప్యూరిఫైడ్ సేల్స్ అండ్ సర్వీసెస్ సరఫరాదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# సీతంపేటలో విషాదం..

దైవదర్శనానికి వెళ్లి అనంతలోకాలకు..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామానికి చెందిన పొతన వేణుగోపాల్ (38) ఈ నెల 17వ తేదిన కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ కృష్ణనది సమీపాన ఉన్న శ్రీ దత్తాత్రేయ స్వామి దర్శనానికి వెళ్లి ప్రమాదవశాత్తు గంగలో మునిగి మృతి చెందడంతో వేణుగోపాల్ కుటుంబ సభ్యులతో పాటు సీతంపేట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సీతంపేట గ్రామానికి చెందిన పోతన రాజేంద్రం-సరస్వతి దంపతుల కుమారుడు వేణుగోపాల్ మొదటి నుండి శ్రీ దత్తాత్రేయ స్వామి భక్తుడు కార్తిక మాసం ప్రారంభం కావడంతో మొదటి రోజు నదిలో స్నానం చేసి, దత్తాత్రేయ స్వామిని దర్శనం చేసుకోవడానికి నది ఒడ్డున బ్యాగు పెట్టి స్నానానికి నీటిలో దిగాడు. ఒక్కసారిగా కాలుజారిన వేణుగోపాల్ నది ప్రవాహంలో కొట్టుకుపోయుంటాడని యాపలదిండి పోలీసులు పేర్కొంటున్నారు. రెండు రోజులుగా నది ఒడ్డున బ్యాగు ఉండడాన్ని చూసిన తోటి భక్తులు స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించడంతో పోలీసులు నది పొడవున రెండు రోజుల పాటు గాలించారు. 40 కిలోమీటర్ల దూరంలో వేణుగోపాల్ మృతదేహం లభించినట్లు యాపలదిండి పోలీసులు వేణుగోపాల్ తల్లిదండ్రులకు సమాచారం అందించారు. వెంటనే తల్లిదండ్రులు, గ్రామ పెద్దల సహకారంతో యాపలదిండికి బయలుదేరి వెళ్లారు. దైవ దర్శనానికి వెళ్లిన వేణుగోపాల్ అనంతలోకాలకు వెళ్లడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## రైతు భరోసా ఎగ్గొట్టిన సర్కార్‌ను ఎండగడుతాం

### - బిఆర్ఎస్ నాయకుల నిరసన

రుద్రంగి, ప్రభాతవార్త.



రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్ సర్కార్‌ను ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. వర్షాకాలంలో రైతులకు రైతు భరోసా ఇస్తానని ఎగ్గొట్టిన రాష్ట్ర ప్రభుత్వ చర్యకు నిరసనగా రుద్రంగి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ఇందిరా చౌక్‌లో రోడ్డుపై బైఠాయించి ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. కోరుట్ల-వేములవాడ ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు భరోసా ఎగ్గొట్టేలా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చేసిన వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేస్తూ రానున్న రోజుల్లో ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఆచరణలో సాధ్యం కానీ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు రానున్న రోజుల్లో రైతులు తగిన గుణపాఠంచెబుతారని అన్నారు. రబీ ముగిసిన రైతులకు పంటలకు పెట్టుబడి కోసం అందించే రైతు భరోసా ఇవ్వలేదని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లోనైనా రెండు పంటలకు సంబంధించిన రైతు భరోసాను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు నేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక రైతులను అరిగోస పెడుతుందని అన్నారు. ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్కటి కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అన్నారు. అర్హులైన చాలా మంది రైతులకు రుణ మాఫీ చేయలేదని అన్నారు. రైతులకు క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్, ఫించన్లు, 4వేల రూపాయలు ఇస్తామని ఇవ్వలేదని అన్నారు. తెలంగాణ రాక ముందు రైతులను ఎలా మోసం చేశారో ఇప్పుడు ప్రభుత్వం తీరు అలానే ఉందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో రైతులకు, నిరుపేదలకు, అన్ని వర్గాల ప్రజలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్‌డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ ఎంపిటిసిలు మంచె రాజేశం, జమీల బేగం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, నాయకులు మాడిశెట్టి ఆనందం, కర్లవత్తుల దేవేందర , శ్యాంసుందర్, కాదాసు లక్ష్మణ్, కొడగంటి శ్యాం, ఉప్పులూటి గణేష్, తలారి నర్సయ్య, ఆకుల గంగారెడ్డి, దయ్యాల నారాయణ, గెంటె ప్రశాంత్, ఆకుల గంగాధర , బోయిని చంద్రయ్య, నరేష్ తదితరులున్నారు.

## 6ఎ గని పూర్వ కార్మికుల ఆత్మీయ సమ్మేళనం

గోదావరిఖని, ప్రభాతవార్త.




సింగరేణి జిడికె 6ఎ గనిలో పూర్వం పని చేసి రిటైర్మెంట్ అయిన కార్మికుల అపూర్వ సమ్మేళనం ఆదివారం గోదావరిఖని గంగానగర్‌లోని గోదావరి దాబాలో వకుళాభరణం గోపాల కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పూర్వ కార్మికులు పూర్వపు రోజులను గుర్తు చేసుకుంటూ ఆనందంగా, ఆప్యాయంగా పలకరించుకున్నారు. అందరూ ఒకే చోట కలుసుకోవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. అందరూ ఒకరిని ఒకరు ఆత్మీయంగా సన్మానించుకున్నారు. వి.గోపాల స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి, శంకర్, బంద మొండి, మాధవ రెడ్డి, పాషా తదితరులున్నారు.

## కొవ్వత్తులతో ఘన నివాళి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితుడు శ్రీధర్ గుండెపోటుతో చనిపోగా, గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సింగరేణి మారుపేరు విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితుల ఆధ్వర్యంలో కొవ్వత్తులతో ఘన నివాళి అర్పించారు. శనివారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమానికి హెచ్ఎంఎస్ నాయకులు రియాజ్ అహ్మద్, ఎఐటియుసి మడ్డి ఎల్లయ్య గౌడ్, సిఐటియు మెండె శ్రీనివాస్, బిఆర్ఎస్ యాదగిరి సత్తయ్య, టిబిజికెఎస్ వడ్డెపల్లి శంకర్ హాజరై శ్రీధర్ చిత్ర పటానికి కొవ్వత్తులతో ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మారుపేరు విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులు లక్క శ్రావణ్, తిరుమల, శ్రీనివాస్, సునీల్, నవీన్, సత్యం, వెంకటేష్, కార్తీక్, శ్రీకాంత్, అరుణ్, సుధాకర్, సతీష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# కొనరావుపేటలో దొంగల బీభత్సం



### - తాళం వేసి ఉన్న ఇండ్లే టార్గెట్ - 15 రోజుల వ్యవధిలో ఒకే ఇంట్లో రెండవసారి చొరబడ్డ దొంగలు

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేటలో దొంగలు బీభత్సం సృష్టిస్తున్నారు. తాళం వేసి ఉన్న ఇండ్లే టార్గెట్‌గా చేసుకొని చొరబడుతున్నారు. పోలీస్ స్టేషన్‌కు సమీపంలోనే పదిహేను రోజుల వ్యవధిలో ఒకే ఇంట్లో రెండవసారి దొంగలు బీభత్సం సృష్టించారు. మండల కేంద్రంలోని గూడూరి శంకర్ అనే వ్యక్తి ఇంట్లో శనివారం రాత్రి చోరీ జరిగింది. ఇంటి తాళాలు పగలగొట్టిన దొంగలు ఇంట్లోకి చొరబడి వస్తువులను చిందవందర చేశారు. ఇది ఇలా ఉంటే గత 15 రోజుల క్రితం కూడా ఇదే ఇంట్లో తాళం పగలగొట్టి దొంగలు చొరబడి 1500 రూపాయలు ఎత్తుకెళ్లారు. తదుపరి మళ్లీ ఇదే ఇంట్లో శనివారం రాత్రి కూడా ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని దొంగలు తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు. విలువైన వస్తువుల కోసం వెతికే క్రమంలో వస్తువులను అంతా చిందరవందరగా పడేశారు. వేసి ఉన్న తాళం పగలగొట్టి ఉండటాన్ని గమనించిన శంకర్ తన ఇంట్లో మళ్లీ దొంగలు పడ్డారని, విలువైన వస్తువులు ఏమి పోలేదని బాధితుడు తెలిపారు. కాగా విషయం తెలుసుకొని సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసుకున్న దొంగలు బీభత్సం సృష్టిస్తుండటంతో మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

# ఆ రోజు సిఎం రేవంత్ ప్రగల్భాలు... ఈ రోజు ఆంక్షలు

**- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రుణ మాఫీ చేస్తామని ఆ రోజు ప్రగల్భాలు పలికి... ఈ రోజు ఆంక్షలు పెడుతూ అందరికీ రైతు రుణ మాఫీ ఇవ్వకుండా రైతులను నట్టేట ముంచి, కేవలం కొద్ది మందికి మాత్రమే రుణ మాఫీ చేసి మిగతా వారికి ఇప్పటి వరకు రుణ మాఫీ చేయకుండా రైతులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అరిగోస పుచుకుంటుందని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మండిపడ్డారు. రైతు భరోసా ఇవ్వనందుకు, ఆంక్షలు లేని రుణ మాఫీ రైతులకు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు పెద్దపల్లి మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజక వర్గ ఇన్‌ఛార్జి దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద రాజీవ్ రహదారిపై ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 420 హామీలను ప్రజలకు ఇచ్చిందని, దాంట్లో భాగంగా రైతు భరోసా, అలాగే రెండు లక్షల రైతు రుణ మాఫీ చేస్తామని చెప్పారని అన్నారు. రైతు భరోసా 15వేలు ఇస్తామని రైతులకు వాగ్దానం చేసి, రైతులను మోసపుచ్చి ఆ రోజు ఓట్లు దండుకోవడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను మరిచిపోయి రైతులను నట్టేట ముంచే ఏర్పాటు చేయడం జరుగుతోందని అన్నారు. ఆ రోజు ఏదైతే రైతు భరోసా ఎకరాకు 15వేల రూపాయలు ఇస్తామని చెప్పారో ఇప్పటి వరకు ఖూడా రైతులకు ఇవ్వలేదని, ఖరీఫ్‌లో ఇవ్వవలసిన రైతు భరోసా ఇవ్వకుండా కాలయాపన చేసి, చివరికీ ఇప్పుడు ఇవ్వలేమని, రేపు సబ్ కమిటీ రిపోర్టు రాగానే రబీలో ఇచ్చే ఏర్పాటు చేస్తామనిమాట్లాడటం రైతులను మోసపుచ్చడమే అవుతుందని అన్నారు. ఇప్పుడు ఖరీఫ్ అయిపోయిందని, రబీ కూడా అయిపోతదని, రైతు భరోసా 15వేలుమాత్రం ఇవ్వకుండా, రైతులను మోసం చేసి, వాయిదాలు పెడుతూ రైతులను నట్టేట ముంచి వాళ్లను అగమ్యగోచర పరిస్థితుల్లో నెట్టే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేకపోతే రానున్న రోజుల్లో మరిన్ని ఆందోళన కార్యక్రమాలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, ఆకుల స్వామి వివేక్ పటేల్, బండారి శ్రీనివాస్ గౌడ్, మండల మార్కు లక్ష్మణ్, విక్రమ్, కౌన్సెలర్లు లైశెట్టి బిక్షపతి, పూదరి చంద్రశేఖర్, పట్టణ నాయకులు పెంచాల శ్రీధర్, బెక్కం ప్రశాంత్, పెద్ది వెంకటేష్, ఖదీర్ ఖాన్, వెన్నం రవీందర్, వడ్డెపల్లి తిరుపతి, పల్లె మధు, సంటి శ్రీనివాస్, జుబేర్, వైద శ్రీనివాస్, మెహబూబ్, లవన్ కుమార్, రేండ్ల నాగరాజు, కొంతం రాజయ్య, కొంతం సురేష్, వరాల సంపత్, ప్రేమ్ కుమార్, యాకోబ్, కమటం శ్రీధర్, కుక్క మనోజ్, టివి శ్రీనివాస్, ముత్యం లక్ష్మణ్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్లు మేకల కుమార్, ఈదునూరి జైపాల్, మెట్టు సమ్మయ్య, సలేంద్ర శ్రీనివాస్, రమేష్, నాయకులు రాములు, కొమురయ్య, మహేందర్, కొమురయ్య, నీలి శ్రీనివాస్, తిరుపతి, చంద్రమౌళి, శ్రీకాంత్, సతీష్, భూమయ్య, మాజీ సర్పంచ్‌లు రామస్వామి, పిడుగు పోచాలు, కిషన్, మధూకర్, సంజీవ రెడ్డి, కొమరేష్, సదయ్య, ఆవుల కిషన్, ఆకుల శ్రీను, కిషన్, నాయకులు పురుషోత్తం, తిరుపతి, మల్లారెడ్డి, గాండ్ల సదయ్య, వనపర్తి శ్రీనివాస్, రాపల్లి శ్రీనివాస్, కొమురయ్య, లింగయ్య, సల్లు, అరికెల అంజయ్య, ధర్మపురి, ఆవుల కిషన్, సతీష్ తదితరులున్నారు.

# సింగరేణి డిప్యూటేషన్లలో సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి డిప్యూటేషన్లలో సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక సమావేశం గోదావరిఖని హెచ్ఎంఎస్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ, ఎఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు జి.రాములు పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో సంవత్సరాల తరబడి పని చేస్తున్నటువంటి సీనియర్ కార్మికులకు సర్ఫేసులలో డిప్యూటేషన్‌పై అవకాశాలు ఇవ్వకుండా జూనియర్ కార్మికులకు ఇవ్వడం సరైనటువంటిది కాదని, సీనియర్ కార్మికులను కంపెనీ అధికారులు గుర్తించి, వారికి న్యాయంగా డిప్యూటేషన్ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు జక్కుల నారాయణ, ఈ.నరేష్, ఎం.కొమురయ్య, పి.శేఖర్, జి.మల్లేశం, రాజేందర్, పెగడపల్లి రాజనర్సు తదితరులున్నారు.

# జర్నలిస్టుపై దాడి కేసులో ముగ్గురి రిమాండ్

**- నిందితులందరినీ అరెస్ట్ చేయాలి**

**- ఖమ్మంలో సుదర్శన్‌ను పరామర్శించిన డబ్ల్యూజెఐ బృందం**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆరుగురు వ్యక్తులు విచక్షణారహితంగా జరిపిన దాడిలో తీవ్రంగా గాయపడి ఖమ్మం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండల పత్రికా విలేకరి సుదర్శన్‌ను బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ ప్రతినిధి బృందం ఆదివారం పరామర్శించింది. బీరుబాటిళ్లు, ఇనుప రాడ్లతో ఆరుగురు వ్యక్తులు జరిపిన దాడిలో ఛాతి, దవడ, ఎముకలు విరిగి ఇంటెన్సివ్ కేర్‌లో చికిత్స పొందుతున్న సుదర్శన్‌ను డబ్ల్యూజెఐ నేతలు పరామర్శించి, ఘటనకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుదర్శన్‌పై దాడి ఘటనలో పాల్గొన్న వ్యక్తులకు సంబంధించి వీడియో ఫుటేజ్ సామాజిక మాధ్యమాలలో విస్తృతంగా ప్రచారం అయినప్పటికీ, ఇందులో కేవలం ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపి, మరో ముగ్గురి విషయంలో విచారణ పేరిట కాలయాపన చేస్తుండటం అనేక అనుమానాలకు తావునిస్తుం దని యూనియన్ నాయకులు తాడూరి కరుణాకర్, న్యాలకొండ అనిల్ రావు అన్నారు. నిందితులందరినీ అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో డబ్ల్యూజెఐ నాయకులు ఆడేపు లక్ష్మినారాయణ, డి.శ్రీధర్ తదితరులున్నారు.

# డివిజన్లలో బిజెపి సభ్యత్వ నమోదు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 25, 26వ డివిజన్లలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించడం జరిగింది. బిజెపి జిల్లా సభ్యత్వ కన్వీనర్ వెంకట రమణ మాట్లాడుతూ జిల్లాలో 32వేల సభ్యత్వాలు పూర్తి చేశామని, బిజెపి ప్రతిష్టాత్మకంగా తీసుకొని సంస్థాగతంగా నిర్మాణం పటిష్టం చేయడం కోసం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, జిల్లాలో లక్ష సభ్యత్వం లక్ష్యంగా చేపట్టి, ఇప్పటి వరకు 33వేల సభ్యత్వాన్ని పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. యువకులతోపాటు వృద్ధులు సైతం బిజెపిలో చేరుతుండటంను బట్టి చూస్తే రాబోయే రోజుల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోడూరు రమేష్, గజ్జల భాస్కర్, దండు పవన్, పులి విష్ణు వర్ధన్ రెడ్డి, శేఖర్, మల్లయ్య తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టు ఎజిపిగా ఆంజనేయులు

**- ఎమ్మెల్యే విజన్నను కలిసిన ఎజిపి**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది దూడం ఆంజనేయులును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే విజయ రమణా రావుకు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, మాజీ జడ్పిటిసి మినుపాల స్వరూప ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల అధ్యక్షుడు చిలుక సతీష్, కాంగ్రెస్ నాయకులు కుమార్ కిషోర్, అమిరిశెట్టి తిరుపతిలకు ఎజిపి ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.

# అల్లూరులో బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపనకు కమిటీ ఏర్పాటు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 18వ డివిజన్ అల్లూరు గ్రామంలో బొడ్రాయి మహాలక్ష్మి భూలక్ష్మి విగ్రహ ప్రతిష్టాపన కొరకు డివిజన్ కార్పొరేటర్ బాదె అంజలీ దేవి భూమయ్య ఆధ్వర్యంలో కమిటీని ఆదివారం ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షులుగా కార్పొరేటర్ బాదె అంజలి దేవీ భూమయ్య, ఉపాధ్యక్షులుగా ఆరెల్లి రాయమల్లు గౌడ్, ఏగోలపు సత్యనారాయణ గౌడ్, మారెల్లి రాంరెడ్డి, బీనవేన రవి గౌడ్, దాసరి శ్రీహరి, ప్రధాన కార్యదర్శిగా మారెల్లి చిన్న రాజిరెడ్డి, కోశాధికారిగా బాదె భూమయ్య, కార్యదర్శులుగా అన్ని కులాల పెద్ద మనుషులను నియమించారు. డిసెంబర్ 12, 13, 14లలో విగ్రహప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

# అనారోగ్యంతో మహిళా ఉద్యోగిని ఆత్మహత్య

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన గువ్వల సంగీత గత 10 సంవత్సరాలుగా చొప్పదండిలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నది. గత 10 సంవత్సరాల క్రితం భర్త కొండయ్య మృతి చెందాడు. అప్పటి నుండి అత్తగారు ఇల్లైన ఇప్పపల్లిలో తన కూతురు ఉంటుంది. గత రెండు నెలలుగా తీవ్ర జ్వరంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న నయం కాక పోవడంతో ఆదివారం తెల్లవారుజామున ఇంటిలోని పై కప్పుకు చున్నితో ఉరివేసుకోని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి ఆకునూరు మధునమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

# ఆర్టీసి రిటైర్‌మెంట్ కార్మిక సమస్యలు వెంటనే పరిష్కరించాలి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఆర్టీసి రిటైర్ ఉద్యోగుల సమస్యలను సంస్థ ఎండి వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పంజాల వెంకటయ్య అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్ గ్రౌండ్ లో రిటైర్‌మెంట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు ఆర్. చారి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... కార్మికులకు రావాల్సిన ఈపిఎస్ 95 అయ్యర్ పింఛన్ డబ్బులు కట్టి ఆరు నెలలు కావస్తున్నా ఇంత వరకు మంజూరు కాలేదని అన్నారు. పిఎఫ్ ఆఫీస్ లో అయ్యర్ పింఛన్ డిమాండ్ నోటీసులు కార్మికులకు ఇంత వరకు అందలేదని, రిటైర్‌మెంట్ కార్మికులు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. రిటైర్‌మెంట్ అయిన కార్మికులకు 35సంవత్సరాలు ఆర్టీసికి సేవ చేసి రిటైర్‌మెంట్ అయిన కార్మికులకు బెనిఫిట్స్ ఇవ్వడం లేదని నెలలు గడుస్తున్నా కార్మికులు ఎదురుచూపులు తప్ప డబ్బులు రావడం లేదని కార్మికులు ఆందోళన చెందుతున్నారని ప్రకటన విడుదల చేశారు. రిటైర్‌మెంట్ అయిన కార్మికులకు ఎలాంటి పింఛన్ లేదని, వారికి తెల్ల కార్డులు మంజూరు చేయాలని, ఆసరా పింఛన్ కూడా మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అయ్యర్ పింఛన్ కార్మికుల బతుకుదెరువు కోసం కనీసం రూ.



10000 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. హుజురాబాద్ పట్టణంలో డిపో ఉన్న రిటైర్‌మెంట్ కార్మికులకు రిటైర్‌మెంట్ భవనం నిర్మించుకోవడానికి జిల్లా కలెక్టర్ హుజురాబాద్ మున్సిపల్ స్థలం కేటాయించాలని, సమావేశం నిర్మించుకోవడానికి ఇబ్బంది పడుతున్నామని, అన్ని సంఘాలకు స్థలం కేటాయించినట్లు ఆర్టీసి రిటైర్‌మెంట్ కార్మికులకు కూడా స్థలం కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి టి. సంపత్ కుమార్, కోశాధికారి పందిరి, కార్మిక సంఘం నాయకులు మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, గూడూరు మల్లారెడ్డి, ఇవిఆర్ నర్సయ్య, తదితర రిటైర్‌మెంట్ కార్మికులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట, కొత్తపల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటి చైర్మన్ కొమిరిశెట్టి విజయ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు పొందాలని కోరారు. కొనుగోలు కేంద్రాల వద్ద ముందస్తుగా అన్ని వసతులు కల్పించినట్లు తెలిపారు. దళారులను ఆశ్రయించకుండా రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసు కోవాలన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, ప్రధాన కార్యదర్శి మూల రాంచంద్రా ౦డ్డిలతో పాటు పలువురు డైరెక్టర్లు రైతులు నాయకులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం మరిచి సంక్షోభంలోకి తీసుకెళ్తున్న సర్కార్

-- అంబేద్కర్ కి వినతి పత్రం అందించిన బీఆర్ఎస్ నాయకులు



**మల్యాల, ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం వదిలి రైతాంగాన్ని సంక్షోభంలోకి తీసుకెళ్తున్నారని అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు రైతు వ్యతిరేక పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నూకపల్లి సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రావు మాట్లాడుతూ.... రైతులకు ఖరీఫ్ లో ఇస్తామన్న రైతు భరోసా వచ్చే యాసంగికి ఇస్తామని పేర్కొనడం, రుణమాఫీ పూర్తిగా అమలు లో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. కేసీఆర్ హయంలో రైతులు సంక్షేమంకు పాటుపడితే రేవంత్ రెడ్డి మాత్రం సంక్షోభంలోకి తీసుకెళ్తున్నారని ఆయన విమర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, ఎన్నికలకు ముందు ఇచ్చిన సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, సామాల దేవరాజం, కొంక నర్సయ్య, అనిల్ రెడ్డి, మిట్టపల్లి దశరథం, గడ్డం రాజేశం, పోతరాజు శ్రీనివాస్, శ్రీధర్, ఎండి. అజార్, ప్రవీణ్, గుడిసె రవి, కొండయ్య, సంతోష్, వెంకటేష్, భూమయ్య పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల ధర్నా-రాస్తారోకో

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్ ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఎకరాకు రైతులకు 15వేల రైతు భరోసా అమలు చేస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ నాయకులు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, కొమిరిశెట్టి లక్ష్మణ్, నాయకులు వెంకటియాదవ్, గంద్యాడపు రాజు, లింగన్నగారి దయాకర్‌రావు, రాజు, చేరాల వెంకటస్వామిగౌడ్, మాణిక్యరావు, బండ రమేష్, శనిగరపు ఆనందం, గోగు లింగంయాదవ్, చిలుక ప్రశాంత్, విజయేందర్‌రెడ్డి, శివయ్య, దేవయ్యలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999 - 2000 బ్యాచ్ కి చెందిన పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆనాటి గురువులైన గంగాడి రాజిరెడ్డి, శ్యామ్ రావు, కేదారేశ్వర్ తో పాటు తదితరులను వివిధ హోదాల్లో పనిచేస్తున్న ఆనాటి విద్యార్థులను పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆనాటి స్మృతులను ఉపాధ్యాయులతో పంచుకున్నారు. అంతేకాకుండా విద్యార్థిని, విద్యార్థులు ఆనాటి తరగతుల్లోని స్మృతులను గుర్తు చేసుకొని ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. 24 సంవత్సరాలకు ఒకే వేదిక లపై కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు పూర్వ విద్యార్థులు మాజీ సర్పంచ్ నీల కుమార్, మాజీ వార్డు మెంబర్ గెల్లు కుమార్ తో పాటు సిప ఇంద్ర సేనా రెడ్డి, యాసీన్, సునీల్, ఖాజా, కళ్యాణం రాజు తో పాటు గూడెపు కోమల్ రెడ్డి, గిరవేన సమ్మయ్య, గాజుల సమ్మయ్య, పిట్టల సురేష్, బొంతల అమరేందర్, ఉయ్యాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం దిష్టిబొమ్మ దహనం

కొండమల్లేపల్లి, అక్టోబర్ 20 (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు రైతుబంధు ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ ఆదివారం బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమావత్ దస్రునాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చౌరస్తాలో ధర్నా నిర్వహించి అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా దస్రునాయక్, రైతుసా మాజీ అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు మొండి చేయి చూపిందని అన్నారు. దసరాకు ఆడపడుచులకు కానుకగా చీరలు ఇవ్వలేకపోయారని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం రైతులకు రైతుబంధును విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండెబోయిన లింగం యాదవ్, రావుల వెంకటయ్య, పెద్దిశెట్టి సత్యం, నేనావత్ శంకర్‌నాయక్, పాండునాయక్, దాచేపల్లి నరేందర్, ముడిగె శేఖర్ యాదవ్, తోటపల్లి శ్రీను, తోటపల్లి నాని, గోవింద్ నాయక్, బీమ్లా నాయక్, కోటేష్ నాయక్, హరికృష్ణ, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ శ్రేణుల నిరసనలు

డిండి,అక్టోబర్ 20,(ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా ఎగవేతపై నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు డిండి మండల కేంద్రంలో ఆదివారం ధర్నా నిర్వహించి కాంగ్రెస్‌పార్టీ దిష్టిబొమ్మను దగ్ధంచేశారు. ఈకార్యక్రమంలో డిండి టౌన్ బిఆర్ఎస్ అధ్యక్షులు గిరమోని శ్రీనివాస్, బలముల తిరుపతయ్య, పున్న లింగమయ్య,తండు చంద్రయ్యగౌడ్,గుర్రం సురేష్, ఎం డి రఫీద్, పీర్ మహమ్మద్,గోడుగు శ్రీశైలం,ఎం డి బాసిత్,జయవర్ధన్,జంతుక రెనయ్య, బలమూరు లక్ష్మయ్య,బలేష్ చారి, మునగపటి శ్రీను,పోలం శేఖర్,ఎం డి నజీర్,బద్దెల తిరుపతయ్య,తండు శ్రీనయ్య,అన్వర్, బికుమాండ్ల వినోద్ ,సాయి,జహంగీర్,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాటమయ్య పండుగ వేడుకలు

కట్టంగూర్,అక్టోబర్ 20,(ప్రభాతవార్త

మండలంలోని అయిటిపాములలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన శ్రీకంఠ మహేశ్వరస్వామిసురమాంబ దేవి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గౌడ కులస్తులు మోకు,ముస్తాదులు, బోనాలను సమర్పించి మొక్కలను తీర్చుకున్నారు ఎమ్మెల్యే వీరేశం వెంట మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ సర్పంచి బెజవాడ సరోజనసైదులు, పలువురు కా ంగ్రెస్‌పార్టీ నాయకులు ఉన్నారు.

# రైతు భరోసా నిలిపివేసిన సర్కార్‌ను ఎండగడుతాం

చందుర్తి, ప్రభాతవార్త.



రైతన్నకు రైతు భరోసా నిలిపివేసిన కాంగ్రెస్ సర్కార్‌ను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మల్లయ్య అన్నారు. ఆదివారం రైతు భరోసాపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహా రావు ఇచ్చిన పిలుపు మేరకు పార్టీ శ్రేణులు ఆందోళనకు దిగాయి. కోరుట్ల-వేములవాడ ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు భరోసా ఎగ్గొట్టేలా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చేసిన వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేస్తూ రానున్న రోజుల్లో ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఆచరణకు సాధ్యం కానీ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు రానున్న రోజుల్లో రైతులు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్లు తిప్పని శ్రీనివాస్, జలగం కిషన్ రావు, మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య, మాజీ ఎఎంసి చైర్మన్ దవుట్ల అశోక్, మాజీ సర్పంచ్ సంటి బాబు రావు, మరాటి మల్లిక్, మాజీ ఎంపిటిసి రమేష్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు నరేష్, కాపిల్ల శంకర్, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలున్నారు.

# రైతులను నిండా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

వేములవాడ, ప్రభాతవార్త.

ఎన్నికల సమయంలో అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కటి పూర్తి స్థాయిలో అమలు పరచకుండా రైతన్నను కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచిందని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు వేములవాడ నియోజక వర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో ఆదివారం బిఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను చేపట్టారు. వర్షాకాలంలో రైతులకు రైతు భరోసా ఇస్తానని ఇవ్వకుండా కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరును వ్యతిరేకిస్తూ ధర్నా చేపట్టి, నిరసన తెలిపారు. రైతు రుణ మాఫీ చేసి ఆ డబ్బులు రైతుల ఖాతాలో వేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అరిగోస పెడుతుందని అన్నారు. తెలంగాణ రాక ముందు రైతులను ఎలా మోసం చేశారో ఇప్పుడు అలాగే ఈ ప్రభుత్వ తీరు ఉందని అన్నారు. రబీ ముగిసిన రైతు భరోసా ఇవ్వలేదని, ఖరీఫ్ సీజన్‌లోనైనా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, సీనియర్ నాయకులు రామ తీర్థపు రాజు, రూరల్ మండల అధ్యక్షుడు



గోస్కుల రవి, పట్టణ కౌన్సెలర్లు నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, నరాల శేఖర్, జోగిని శంకర్, కుమ్మరి శ్రీనివాస్, రూరల్ సెస్ డైరెక్టర్ దేవరాజం, పట్టణ పార్టీ సీనియర్ నాయకులు తదితరులున్నారు.

# ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం

- రైతు భరోసా ఎగవేతపై నిరసన

కొనరావుపేట, ప్రభాతవార్త.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఎగవేతపై



బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొనరావుపేట మండలంలో ఆదివారం ధర్నా నిర్వహించి, ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య మాట్లాడుతూ రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎకరానికి రూ.15వేలు ఇస్తామని చెప్పి రైతులను మోసం చేశారని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీల హామీ ఇచ్చి ఏ ఒక్కటీ సరిగ్గా నెరవేర్చకుండా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. రైతే రాజు అని, ఇప్పుడు నినాదాన్ని మరిచి కాంగ్రెస్ పార్టీ ఆ రైతుకు ఇవ్వాల్సిన రెండు పంటలకు భరోసా ఎగ్గొట్టి రైతులను మోసం చేశారని అన్నారు. పెన్షన్‌లో నెలకు 4వేల రూపాయలు, వికలాంగులకు 6 వేల రూపాయలు, కల్యాణ లక్ష్మి, లక్ష రూపాయలు, తులం బంగారం, నిరుద్యోగ భృతి, రైతులు పండించిన పంటలకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తానని చెప్పి ఇవ్వలేదని అన్నారు. ప్రజలు రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ఫ్యాక్స్ చైర్మన్‌లు బండ నర్సయ్య, రాంమోహన్ రావు, సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి, ప్రభాకర్ రావు, చంద్రయ్య గౌడ్, మందాల శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, శివతేజరావు, భూమ్ రెడ్డి, మల్లేశం, రమణ రెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ మాదాసు భూమయ్య, సోషల్ మీడియా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల శేఖర్, తాజా మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ నాయకులు, కార్యకర్తలున్నారు.

# అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

- పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ జరిగింది. వేములవాడ పట్టణ పరిధిలో పలువురికి మంజూరైన 11లక్షల 38వేల 500 రూపాయల విలువ గల 36 సిఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని, ఇందులో భాగంగా రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి 10లక్షలకు పెంచడం జరిగిందని, ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో ఆరోగ్యపరంగా అత్యవసర చికిత్స నిమిత్తం పలువురికి ఎల్ఓసిలను అనారోగ్యంతో చికిత్స తీసుకు వారికి ముఖ్యమంత్రి సహాయ నిధులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వేములవాడ పట్టణంతోపాటు నియోజక వర్గ అభివృద్ధి కేవలం ఆది శ్రీనివాస్‌తోనే సాధ్యమని, అలాగే బిఆర్ఎస్,



బిజెపి పార్టీ నాయకులు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌పై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండల కేంద్రంతోపాటు వెంకట్రావుపేట, కొండాపూర్, నిమ్మపల్లి, గొల్లపల్లి, శివంగలపల్లి గ్రామాలలో కొనరావుపేట ఫ్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్, డైరెక్టర్లతో కలిసి ఆదివారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, డైరెక్టర్లు రమేష్ రెడ్డి, రంగా రెడ్డి, మహేశ్వరీ, రమా, పల్లం సత్తయ్య, పొరెల్లి రాజు, బాల్ రెడ్డి, నాయకులు రామచంద్రం రైతులు తదితరులున్నారు.

## నేడు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

- లింగంపేటలో అన్ని ఏర్పాట్లు

చందుర్తి, ప్రభాతవార్త.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చందుర్తి మండలం లింగంపేట గ్రామ శివారులోని పోలీసు అమరవీరుల స్మారక స్థూపం వద్ద సోమవారం నివాళులు అర్పించనున్నట్లు సిఐ వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. 1998వ సంవత్సరంలో మావోయిస్టుల మందు పాతరకు అప్పటి చందుర్తి ఎస్ఐ ఊటుకూరి శ్రీనివాస రావు మృతి చెందారు. ఎస్ఐ స్మారకార్థం లింగంపేట గ్రామంలో భారీ స్మారక స్థూపాన్ని నిర్మించారు. అప్పటి డీఎస్పీ దామెర నర్సయ్య, ఎస్ఐ సంపత్ ప్రత్యేక చొరవ తీసుకొని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అతి పెద్ద స్థూపాన్ని నిర్మించారు. ప్రతి సంవత్సరం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తుంటున్నారు. సోమవారం జరిగే ఈ సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ హాజరవుతున్నారు. జిల్లాలోని డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలతోపాటు అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొని జిల్లాలో విధి నిర్వహణలో చనిపోయిన పోలీసు అమవీరులకు నివాళి అర్పించనున్నట్లు సిఐ తెలిపారు.

## మల్కపేట గ్రామంలో కళాప్రదర్శన

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారధి పొత్తూరి రాజు కళా బృందం ఆదివారం కళా ప్రదర్శన చేపట్టారు. డ్రగ్స్, తంబాకు, మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దని, పొగాకు వాడకం వల్ల జీవితాలు పాడవుతాయని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలను అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పాట, మాటల ద్వారా ప్రదర్శన ఇచ్చారు. గ్రామ పంచాయతీ సిబ్బంది తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ ప్రదర్శన ఇచ్చారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య, పూడూరి సంజీవ్, అంతర్పుల యూస్సీ, లావణ్య, కిన్నర, శ్రీలత, అనుముల శిరీష తదితరులున్నారు.



# పెద్దపల్లి నియోజక వర్గాన్ని అభివృద్ధి పరచడమే ప్రధాన ధ్యేయం

**- పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం - ప్రజలు సహకరించాలి- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి నియోజక వర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి పరచడమే ప్రధాన ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి పట్టణంలో 19, 23వ వార్డులలో టియుఎఫ్ఐడిసి నిధులతో 1.49 కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజీలు, షెడ్, కాంపౌండ్ వాల్ పనులకు ఆదివారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా పరిశుభ్ర పట్టణంగా మార్చేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఇందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. పట్టణంలో నూతన అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణాల



నాణ్యత విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని కాంట్రాక్టర్లకు సూచించారు. అలాగే అధికారులు అందరూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. వార్డుల్లో పర్యటించిన సమయంలో మహిళలు సమస్యలను తన దృష్టికి తీసుకు వచ్చారని, దశల వారీగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

**పెద్దపల్లి ప్రజలను చల్లంగా చూడమ్మా...**

పెద్దపల్లి ప్రజలను చల్లంగా చూడమ్మా అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు వేడుకున్నారు. పట్టణంలోని చందపల్లిలో శ్రీభూలక్ష్మి మహాలక్ష్మి గ్రామ శిల (బొడ్రాయి), పోచమ్మ తల్లి ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని, బోనం ఎత్తుకొని ఆడబిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ కౌన్సెలర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, పలు వార్డుల ప్రజలు, చందపల్లి ప్రజలు, మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా లక్ష్మణ్

ఎలిగేడు,ప్రభాతవార్త :



హైదరాబాద్ ఎల్బినగర్లో జరిగిన పద్మశాలి ఆత్మీయ సమ్మేళనం దసరా మేల కార్యక్రమంలో ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన జి.లక్ష్మణును పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియామకం చేసినట్లు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కామార్థం మురళి,ప్రధాన కార్యదర్శి రామచంద్ర రావులు నియామక పత్రాన్ని అందజేశారు. నా నియామకానికి సహకరించిన పెద్దపల్లి జిల్లా హుడా కమిటీ చైర్మన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన పద్మశాలి పెద్దలకు అందరికీ అందుబాటులో ఉంటాను అన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ పద్మశాలీల ఐక్యత కోసం కృషి చేసి రాజ్యాధికారం సాధించడం కోసం పద్మశాలి కులస్థుల్లో చైతన్యం తీసుకువస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు గుండేటి రాజేష్‌లు ఉన్నారు.

## 10న ప్రభుత్వ ఉద్యోగులకు ఆత్మీయ సన్మానం

**- ఎఈడబ్ల్యూఎస్ అధ్యక్షుడు శంకరయ్య**

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వచ్చే నవంబర్ 10,ఆదివారం రోజున కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో మండలంలోని వివిధ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు లింగమల్ల శంకరయ్య తెలిపారు. ఆదివారం ఆయన కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అనుబంధ శాఖల నాయకులతో కలిసి ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మీయ సన్మానానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, కాన్సి రాం,జ్యోతిబాపూలే,సావిత్రిబాయి పూలే,పెరియార్ రామస్వామి వంటి మహనీయుల ఆశయాల సాధన కోసం తన కుటుంబంతో కలిసి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే కాల్వశ్రీరాంపూర్‌లోని అంబేద్కర్ భవన్లో యువతకు మహనీయుల జీవిత చరిత్ర,వారి ఆశయాలు,ముందున్న సవాళ్లు,బహుజనులకు రాజ్యాధికారం అనే అంశాలపై శిక్షణనిస్తామన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలను ఏకం చేసి,రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. మెరుగైన సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శంకరయ్య కోరారు. ఈ ఉద్యమాన్ని ముందుకు నడిపేందుకు తనకు ఆర్థికంగా,వస్తురూపేణా సాయపడాలని ఆయన కోరారు. అనంతరం పలువురికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లింగమల్ల శంకరయ్యతో పాటు సొసైటీ నాయకులు బచ్చలి రాజయ్య,ఈర్ల సమ్మయ్య,జూపాక ఉమామహేశ్వర్,దాసరి రామచందర్, పాల రాజేశం,ఈర్ల శంకర్,చందర్, రాజయ్య,లింగమూర్తి,రమేష్,ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపార్వతి పరమేశ్వర సేవా సమితి సభ్యులు ధన సహాయం

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాస శ్రీపార్వతి పరమేశ్వర సేవా సమితి సభ్యులు ఆదివారం రోజున శివాంజనేయ కళ్యాణ మండపంలో గొల్లపల్లి మండలానికి చెందిన కంచర్ల సంతోష్ వర్షిని దంపతులకు 5 నెలల బాబుకు జ్వరం రావడం అది మెదడుకు జ్వరం వ్యాపించింది.చికిత్స చేయించుకునే ఆర్థిక పరిస్థితి లేనందున సేవా సభ్యులచే ధన సహాయం రూ.8,500 అందించడం జరిగింది.ఇది సమితి తరపున 40వ సహాయమని ధన సహాయం తీసుకున్న వారు,పార్వతి పరమేశ్వర సేవా సమితి సభ్యులు అందరికీ పార్వతి పరమేశ్వర ఆంజనేయ స్వామి,సహస్ర లింగేశ్వర స్వామి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామని సేవా సమితి సభ్యులు తెలిపారు.

## మానకొండూర్‌లో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

మానకొండూర్, ప్రభాతవార్త :



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన మాట తప్పి, డిసెంబర్ మాసంలో రైతుబంధు ఇస్తానని మోసపూరిత మాటలకు నిరసనగా మానకొండూర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు, రైతులకు ఇచ్చిన ఏఒక్కహామీని నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ నాయకులు ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, పిట్టల మధు, శాతరాజు యాదగిరి, పున్నం మల్లయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీపార్వతి పరమేశ్వర సేవా సమితి సభ్యులు ధన సహాయం

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాస శ్రీపార్వతి పరమేశ్వర సేవా సమితి సభ్యులు ఆదివారం రోజున శివాంజనేయ కళ్యాణ మండపంలో గొల్లపల్లి మండలానికి చెందిన కంచర్ల సంతోష్ వర్షిని దంపతులకు 5 నెలల బాబుకు జ్వరం రావడం అది మెదడుకు జ్వరం వ్యాపించింది.చికిత్స చేయించుకునే ఆర్థిక పరిస్థితి లేనందున సేవా సభ్యులచే ధన సహాయం రూ.8,500 అందించడం జరిగింది.ఇది సమితి తరపున 40వ సహాయమని ధన సహాయం తీసుకున్న వారు,పార్వతి పరమేశ్వర సేవా సమితి సభ్యులు అందరికీ పార్వతి పరమేశ్వర ఆంజనేయ స్వామి,సహస్ర లింగేశ్వర స్వామి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామని సేవా సమితి సభ్యులు తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామంలో మేత మేసుకుంటూ వెళ్లిన గేదె విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌కు తగిలి విద్యుత్ షాక్‌తో మృతి.గుంజపడుగు గ్రామం మారం చిన్న చంద్రయ్యకు చెందిన గేదె గ్రామంలోని చెరువు వద్ద మేత మేస్తుండగా మేత మేసుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే గేదె మృతి చెందింది.దాని విలువ సుమారు రూ.70 వేలు ఉంటుందని ప్రభుత్వం

## గంజాయి సేవిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

**- 80 గ్రాముల గంజాయి, బైక్, రెండు సెల్‌ఫోన్ల స్వాధీనం**

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని మిలినీయం క్వార్టర్స్ సమీపంలోని చెట్ల పొదల్లో సిగరేట్‌లో గంజాయి పెట్టుకొని సేవిస్తున్న ఇద్దరు యువకులను గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో సిఐ ఇంద్రసేనా రెడ్డి అరెస్ట్ వివరాలను వెల్లడించారు. ఈ నెల 19న రాత్రి 9గంటల సమయంలో ఇద్దరు యువకులు బైక్‌పై వచ్చి మిలినీయం క్వార్టర్స్ ఏరియాలో చెట్ల మధ్యలో సిగరేట్‌లో గంజాయి పెట్టి తాగుతున్నారన్న సమాచారం మేరకు వాటిని పట్టుకున్టన్లు తెలిపారు. వారి వద్ద నుంచి 80 గ్రాముల గంజాయిని, బైక్, రెండు సెల్‌ఫోన్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా, అందులో ఒక వ్యక్తి హైదరాబాద్ బాలానగర్‌లోని ఒకక వ్యక్తి వద్ద 250 గ్రాముల గంజాయిని తీసుకొచ్చి ఇచ్చాడని, దానిలో నుంచి ఇద్దరు వ్యక్తులు కలిసి డే బై డే తాగుతున్నారని ఒప్పుకున్నారని, వీరిపైన కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరిగిందని తెలిపారు. వీరు ఎవరికి అమ్మారు. ఎక్కడి నుంచి తీసుకొచ్చారు అనే దానిపై విచారణ కొనసాగిస్తున్నామని సిఐ తెలిపారు. డ్రగ్స్ రహిత, గంజాయి రహిత ప్రాంతంగా గోదావరిఖనిని తీర్చిదిద్దేందుకు కృషి చేయడం జరుగుతుందని, ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు.

## మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి

**నవంబర్ 5, 6న జరిగే దీక్షలను జయప్రదం చేయండి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక సిఐటియు కార్యాలయంలో సిఐటియు గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం సీపల్లి రవీందర్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందికి బకాయి వేతనాలు విడుదల చేయాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, వేతనాలు పెంచాలని సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 5, 6న చేసే 48గంటల దీక్షలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో విలేజ్ వాటర్ అసిస్టెంట్లుగా నియమిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందిని సీనియారిటీ ప్రకారం గుర్తించి వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ లెక్కల ప్రకారం 52వేల మంది గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాయకులు ఎండి.ఖాజా, లచ్చయ్య, శ్రీనివాస్, తిరుపతి, జంగవెల్లి నరేష్, రాజయ్య, దేవేందర్, లక్ష్మణ్, అశోక్, నాగయ్య, నరేష్, శంకర్, రవి, గద్దల రాజు తదితరులున్నారు.

# ఈసారి సర్పంచ్ ఉపసర్పంచ్ అవ్వాల్సిందే..!

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :




జగిత్యాల మండలం రూరల్ గ్రామాల్లో ఎన్నిక వేడి వాతావరణం మొదలైంది. కుల గణన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలుంటాయని ప్రభుత్వం ప్రకటించింది. రెండు మూడు నెలల్లో పంచాయతీ పోరు జరుగనుండగా పల్లెల్లో అప్పుడే ఎన్నికల హీట్ మొదలైంది. గతంలో ఓడినవారు కొత్తగా పోటీ చేయాలనుకునే వారు ముఖ్యంగా యువత ఆసక్తి కనబరుస్తున్నారు. గతంలో గెలిచిన వారు రిజర్వేషన్ అనుకూలంగా వస్తే మరోసారి సర్పంచ్ కావాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఇక వార్డు మెంబర్‌గా గెలిచి ఉపసర్పంచ్ పదవినైనా దక్కించుకోవాలని కొందరు పావులు కదుపుతున్నారు. ఎట్టకేలకు పల్లెలో ఎన్నికల పండుగ వాతావరణం మొదలైంది.

## చిన్ననాటి జ్ఞాపకాలు తీపి గుర్తులైన వేళ

పాలకుర్తి, ప్రభాత వార్త:

మండలంలోని బసంత్ నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం అనుభూతుల ఆప్యాయతల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. 1984 టూ 1994 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు సమ్మేళనంలో పాల్గొన్నారు. దాదాపు 50 సంవత్సరాల క్రితం ఒక చేత్తో పలక, బలపం, మరో చేతితో అమ్మ చేయి పట్టుకొని పాఠశాలకు వచ్చిన విద్యార్థులు నేడు ఒక ఉన్నతమైన స్థానాల్లో ఉండి దర్జాగా బడిబాట పట్టడం వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కొంత మంది అయితే గేటు దాటుకొని పాఠశాల ప్రాంగణంలో అడుగుపెట్టిన మరక్షణం ఆనందోత్సాలకు గురయ్యారు. మరి కొంత మంది కళ్ళు ఆనందబాష్పాలతో చెమ్మగిల్లాయి. ఒక్కసారి పాఠశాల ప్రాంగణం అంత కలియతిరిగి తమ పాత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. తమ సహ విద్యార్థులు, సీనియర్ విద్యార్థులు ఉపాధ్యాయులు కనపడగానే వారికి పట్టరానంత ఆనందానికి గురయ్యరు. తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు మంచి చెడులను పలకరించుకున్నారు. కుటుంబ వివరాలను పంచుకున్నారు.




ఒకరి యోగక్షేమాలు పంచుకున్నారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ కలయిక జీవితంలో మరో మైలురాయిగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. అనంతరం పలువురు పాఠశాల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నగదు, ఇతర రూపకంగా తోడ్పాటు అందించారు. ఈ కార్యక్రమంలో దేవి, లక్ష్మి, నర్సయ్యతో పాటు తాటిపాముల రమేష్, పసి అహ్మద్ తదితరులు సమన్వయం చేశారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణం కోసం ఒక లక్ష విరాళం అందజేత

### - ఎన్నారై డాక్టర్ నేరెళ్ళ దామోదర్

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణం కోసం జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల డాక్టర్ దామోదర్ ఒక లక్ష రూపాయలు విరాళం అందించారు. భీంపల్లి గ్రామానికి చెందిన గౌడ కులస్తుల నేతృత్వంలో ఎన్నారై అమెరికా డాక్టర్ నేరెళ్ళ దామోదర్ ఎండిని హైదరాబాద్ లోని తన నివాసంలో కలిసి ఆలయ నిర్మాణం కు తమ వంతు మద్దతు ను అభ్యర్థించారు. వారి విజ్ఞప్తి ని చూసి స్పందించిన డా. నేరెళ్ళ దామోదర్ తన దివంగత తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఒక లక్ష విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌడ సంఘం, గ్రామ పెద్దలు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో భీంపల్లి గ్రామ గౌడ సంఘం పెద్ద మనుషులు, కులస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి 2 వైకుంఠ రథాలు

ఇనుగుర్తి, అక్టోబర్ 20, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఇనుగుర్తి గ్రామానికి చెందిన కులలకతీతంగా నాయకులు ఆదివారం సమావేశం ఏర్పాటు చేసుకుని పాల్గొని, గ్రామానికి వైకుంఠ రథాలు అవసరముందని నిర్ణయించుకున్నారు. సమావేశంలో బాగంగా వద్దిరాజు రవిచంద్ర తండ్రి వద్దిరాజు నారాయణ జ్ఞాపకార్థం ఒక రథం, ఎం హుస్సేన్ తండ్రి బాబా జ్ఞాపకార్థం ఒక్క రథాన్ని ఇరువురి తండ్రుల వర్ధంతి జనవరి 2025లో ఉండటంతో ఎంత ఖర్చైనా భరించి గ్రామానికి అందచేస్తామని హామీ ఇచ్చిన సందర్భంగా గ్రామప్రజలు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వద్దిరాజు పెద్దవెంకన్నపింగిలి శ్రీనివాస్, చిన్నాల కట్టయ్య, చంద్రయ్య, మధు, శ్రీశైలం తదితరులుపాల్గొన్నారు.

## ఆశ్రమ స్కూల్స్‌లో చేపట్టిన పనులకు మోక్షం ఎప్పుడో ...?

### నిధులు లేమితో ఆ పనులు వదిలేశారా

### ఐటిడిఏ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే నిలిచిపోయాయా

### ఒక్కొక్క గేటుకు రూ. 10 లక్షల వంతున

### 9 స్కూల్స్‌లో ఈ పనులు

### తాడ్వాయి, చిన్నబోయినపల్లి స్కూల్స్‌లో పనులు ప్రారంభించి వదిలేశారు

తాడ్వాయి, అక్టోబర్ 20, ప్రభాతవార్త:

ఆశ్రమ స్కూల్స్‌లో చేపట్టిన ఈ పనులకు మోక్షం ఎప్పుడో అని అధికారులను పలు గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ పాఠశాలలో విద్యార్థులకు అధనపు గదులు లేక అవస్థలు పడుతున్నారు. మొదటిగా కోటి రూపాయలతో అధనపు గదుల పనులు ప్రారంభించారు. ఈ పనులతో భవనం పూర్తి అయిందే కాని అధనంగా నిధులులేక కాంట్రాక్టర్ ఆపేశారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి పలు దఫాలుగా తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. మరోక సారి రూ. 60 లక్షల నిధులను మంజూరు చేశారు. మిగతా పనులు చేసి కాంట్రాక్టర్ పత్తా లేకుండా వెళ్లాడు. కానీ ఐటిడిఏ నిధులు లేక కొద్ది రోజులు ఓపిక పట్టాలని అధికారులు కాంట్రాక్టర్లకు తెలిపారు. చేసేదేమీ లేక కాంట్రాక్టర్ పనులను వదిలి వెళ్లారు. రెండు సంవత్సరాలు దాటింది. ఇప్పటి వరకు పనులు పూర్తి చేయలేదు. ఆ పనులు ఎందుకు ఆగాయో అనేది పాఠశాల నిర్వాహకులు సందిగ్ధంలో ఉన్నారు. అధనపు గదులు లేక ఆశ్రమ స్కూల్ విద్యార్థులు ఇబ్బంది పడేవారు. ఇదిలా ఉండగా, ఇదే స్కూల్‌లో మరోక పనిని మొదలు పెట్టారు. విద్యార్థులు బయటకు వెళ్లకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నారు. వీటి కోసం రెండు గదులను నిర్మిస్తున్నారు. నిర్వాహకులు ఒప్పుకోవడంతో రెండు గదుల పనులు పూర్తయ్యాయి. ఈ గదులకు రక్షణ కవచంగా ప్రహరీ గోడను నిర్మించారు. చేసిన పనులకు బిల్లులు రాక ఈ కాంట్రాక్టర్ సైతం ఇక్కడి పనులు వదిలి వెళ్లారు. తాడ్వాయి హైస్కూల్, చిన్న బోయినపల్లి ఈ రెండు స్కూళ్లలో మాత్రమే ప్రారంభ దశలో పనులు నిలిచిపోయాయి. ఈ పనులు ఎందుకు ఆగిపోయాయనేది అనుమానస్పదంగా ఉంది. కాంట్రాక్టర్‌లకు ఇంత కంటే ఎక్కువ సులభమైన పనులు ఎక్కడ దొరుకుతాయని పలువురు అంటున్నారు. పనులను వదిలేసి వెళ్లడం ఏమిటనేది ప్రశ్నార్థంగా మారింది. ఐటిడిఏ ఇంజనీరింగ్ అధికారులు పట్టింపు లేనట్లుగా ఉన్నట్లు తెలుస్తుంది.

## ఘనంగా ముద్దు రామకృష్ణయ్య 118వ జయంతి వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని వైశ్యభవన్‌లో పితాజీ ముద్దు రామకృష్ణ 118వ జయంతి వేడుకలు,ముద్దు రామకృష్ణయ్యల విద్యా సేవా సదన్ ప్రధాన కార్యదర్శి సూరజ్ శివశంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముద్దు రామకృష్ణయ్య శిష్యులు అభిమానులు వారి చిత్రపటానికి పులమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడు దశాబ్దాల క్రితం జగిత్యాల మల్టీపర్పస్ హైస్కూల్లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ముద్దు రామకృష్ణయ్య గొప్ప మానవతావాది పండితుడు తత్వవేత్త అని విదేశాల్లోని ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన విద్యా విధాన పద్ధతులను ఇక్కడి విద్యార్థులకు నేర్పించారని సూరజ్ శివశంకర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఆనందం, దేవరశెట్టు జనార్ధన్, బాపురెడ్డి, వెంకట రమణ, కనకతార, నాగమణి, ఆనందం, కైలాసం, శ్యాల సుందర్, లక్ష్మీకాంతరావు, ప్రభాకర్, పిల్ల బాలకృష్ణ, తవరు సి. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా శ్రీనివాసుల ఆత్మీయ సమ్మేళనం

### స్వామి సన్నిధిలో కలిసిన 200 మంది శ్రీనివాసులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లాలోని శ్రీనివాస్ పేరు గల వారంతా వాట్సాప్ గ్రూప్ పెట్టి అందులో అందరూ శ్రీనివాస్‌లే చేరారు. ఒకే పేరుతో ఉన్న వ్యక్తులంతా ఆదివారం అందరు వర్తకసంఘంలో కలిశారు. అక్కడి నుండి పాత మార్కెట్‌లోని వెంకటేశ్వర ఆలయం వరకు జై శ్రీనివాస్ జైజై శ్రీనివాస్, ఓం నమో వెంకటేశాయ అంటూ నినాదాలు చేస్తూ పాదయాత్ర చేశారు. శ్రీనివాసుల అందరికీ పురోహితులు పేరుపేరునా గోత్ర నామాలతో అర్చన కార్యక్రమాలు జరిపించారు. శ్రీనివాస్ పేరు ఉన్న వారి కోసం వాట్సాప్ గ్రూప్ పెట్టాలని శ్రీనివాస్ దైవాజ్ఞకు ఆలోచన వచ్చింది. దీంతో పుట్కూరి శ్రీనివాస్‌రెడ్డి కరీంనగర్ పట్టణ శ్రీనివాసులు సమూహము అనే వాట్సాప్ గ్రూప్‌ను ఏడాది క్రితం ఏర్పాటు చేశారు. ఉమ్మడి కరీంనగర్ శ్రీనివాస్ గ్రూపుల అనుసరించి జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన పిట్టల శ్రీనివాస్ జగిత్యాల జిల్లా మొదటి శ్రీనివాస్‌ల గ్రూప్‌ను 15 రోజుల క్రితం చేశాడు. ఈ గ్రూప్‌లో శ్రీనివాస్ పేరుతో ఉన్న జగిత్యాల జిల్లా శ్రీనివాస్ పేరు గల 1024 మంది జాయిన్ అయ్యారు. శ్రీనివాసుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో మొదటిసారిగా వెంకటేశ్వర ఆలయంలో అడ్మిన్ పిట్టల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పిట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీనివాస్ అనే పేరు చాలా మంది కుటుంబాల్లో పెద్దలు పెట్టేవారు. కానీ ఈ రోజుల్లో శ్రీనివాస పేరు కనుమరుగు అవుతుందని అన్నారు. త్వరలో రెండు తెలుగు రాష్ట్రాలతో శ్రీనివాస్ అనేపేరు ఉన్న లక్షల మందితో సమావేశం నిర్వహించి ప్రపంచ రికార్డు నెల కొల్పుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లాలోని 200 మంది శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర తెలుగు సాహిత్య అకాడమీ సభ్యుడిగా సంగేవేని రవీంద్ర

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల శకల్ల గ్రామానికి చెందిన సంగవేని రవీంద్రను మహారాష్ట్ర తెలుగు సాహిత్య అకాడమీ సభ్యుడిగా నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. సంగవేని రవీంద్ర ముంబైలో నివసిస్తూ ఇప్పటి వరకు 18 పుస్తకాలు రాశారు. 32 రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు పొందారు. మహారాష్ట్ర తెలుగు రైటర్ అసోసియేషన్‌కు ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. పలు సంఘాలతో ఆత్మీయ అనుబంధం కలిగి తెలుగు భాషా, సాహితీ వికాసానికి తనవంతుగా కృషి చేస్తున్నారు. తన నియామకానికి కృషి చేసిన మహారాష్ట్ర ప్రభుత్వానికి మంత్రి సుధీర్ మునీగంటివార్, అకాడమీ డైరెక్టర్ సచిన్ నింబాల్కార్‌లకు రవీంద్ర కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్‌ను పలువురు అభినందించారు.



# ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేర్చటంలో కష్టపడ్డ కార్యకర్తలకు అవకాశం

**- నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షులతో మంత్రి ప్రత్యేక సమావేశం**

**మంథని రూరల్ - ప్రభాతవార్త:** పార్టీ కష్టకాలంలో పార్టీ వెన్నంటి ఉండి ముందుకు నడిపించిన కార్యకర్తలకు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసే కార్యక్రమంలో భాగస్వాములు అయ్యే విధంగా చూస్తామని అదేవిధంగా ఇందిరమ్మ కమిటీల నియామాకాలలో వారికి ప్రాధాన్యత ఉంటుందని మంథని ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. హైదరాబాద్‌లోని మినిష్టర్స్ క్వార్టర్స్ లో శనివారం రాత్రి మంథని నియోజకవర్గంలోని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులతో మంత్రి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఈనెల ఆఖరువరకు ప్రతి నియోజకవర్గమునకు 4వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తూ పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు శ్రీకారం చుట్టిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీల నిర్ణయం కీలకంగా ఉంటుందన్నారు. ఇందిరమ్మ కమిటీలలో గ్రామ ప్రత్యేక అధికారి, కార్యదర్శి, ఇద్దరు మహిళా సంఘాల సభ్యులతో పాటు మరోముగ్గురికి కమిటీలో చోటు దక్కనున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ కమిటీల్లో ఉన్న వారికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఇవ్వటం జరగదన్నారు. ఇందిరమ్మ కమిటీల ఎంపిక బాధ్యత మండల పార్టీ అధ్యక్షులదేనన్నారు. మండల పార్టీ అధ్యక్షులను, గ్రామ కమిటీ అ దృక్షులను, మాజీ సర్పంచ్‌లను, మాజీ ప్రజాప్రతినిదులను ఇందిరమ్మ కమిటీల్లో నియమించవద్దని తెలిపారు.



కాంగ్రెస్ పార్టీ జెండా మోసి పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ వారికి ఇందిరమ్మ ఇందిరమ్మ కమిటీల్లో చోటు కల్పించాలని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు నిజమైన నిరుపేదలకు కేటాయించే విధంగా చూడాలన్నారు. ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో ఏలాంటి అవకతవకలు జరిగినా సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బ్లాక్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, కోట రాజబాబు, మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్, రొడ్డ బాపు, వైనాల రాజు, దొడ్ల బాలాజీ, వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, గుండెబోయిన చిన్నన్న, జక్కుల సడవలి, అక్బర్‌ఖాన్, బడితల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు కంటతడి పెడితే.. కాంగ్రెస్ కనుమరుగు అవుతుంది





**- పిఎసిసి అధ్యక్షులు పొనగంటి సంపత్**

**- మూసినది ప్రక్షాళన ముఖ్యమా..? అన్నం పెట్టే రైతులు ముఖ్యమా..?**

**- రైతుభరోసాపై దద్దరిల్లిన బిఆర్‌ఎస్ ధర్నాలు, రాస్తారోకోలు**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఎద్దు ఎడ్సిన ఎవుసం.. రైతు కంటతడి పెట్టిన రాజ్యం.. చరిత్రలో మనుగడ సాగించినట్లు ఎక్కడ దాఖలాలు లేవు. బిఆర్‌ఎస్ పది సంవత్సరాల పాలనను ప్రజల ముందు ఎండగట్టి, రైతుల వ్యవసాయానికి ఎకరానికి 10వేలకు బదులుగా 15వేలు ఇస్తామంటూ, కాంగ్రెస్ శ్రేణులు చేసిన వాగ్దానానికి రైతులు ఆ పార్టీని గుండెల్లో హత్తుకుని అధికారంలోకి తీసుకువస్తే, 10మాసాల కాలంలో ఖరీఫ్ సీజన్ దగ్గరకు వచ్చిన సమయంలో రైతు భరోసా ఇప్పుడు లేదంటూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రకటించడం, రైతుల ఎదపై తన్నినట్లు కాదా..? అంటూ హుజురాబాద్ నియోజకవర్గంలో రైతులు ఒక్కసారిగా నిప్పులు చెరిగారు. దీనికి తోడుగా రాష్ట్ర బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటిఆర్) నిరసనలు తెలుపాలని ఇచ్చిన పిలుపుమేరకు హుజురాబాద్ డివిజన్‌లోని జమ్మికుంట, హుజురాబాద్, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్, సైదాపూర్, శంకరపట్నం మండలాల పరిధిలో హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు అన్ని మండల కేంద్రాలలో ధర్నాలు, రాస్తారోకోలు చేసి, తీవ్రంగా నిరసనలు తెలిపారు. హుజురాబాద్ కేంద్రంలో ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, సింగిల్ విండో అధ్యక్షులు కొండాల్‌రెడ్డి, జమ్మికుంటలో సింగిల్ విండో అధ్యక్షులు పొనగంటి సంపత్, వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, బిఆర్‌ఎస్ అధ్యక్షులు టంగుటూరి రాజ్‌కుమార్, పి లింగారావుల ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించి, ముఖ్యమంత్రి దిష్టిబోమ్మను దగ్ధం చేసారు. దీంతో బిఆర్‌ఎస్ పార్టీ నేతలకు, పోలీసులకు వాగ్వాదం జరిగింది. జమ్మికుంటలో ఈ సందర్భంగా రైతు సహాకార సంఘం అధ్యక్షులు పొనగంటి సంపత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చి, రైతులను కంటతడి పెట్టిస్తున్నారని, ఆ పాపం తగలకుండా పోదని అన్నారు. వందలాది కోట్ల రూపాయలు హైద్రాబాద్ నడిబోడ్డున ఉన్న మూసినది ప్రక్షాళనకు ఖర్చు చేయడానికి ప్రభుత్వానికి పైసలు వస్తునవి కానీ.. అన్నం పెట్టే రైతులకు రైతు భరోసా కింద పంట సహాయం కోసం అందించడానికి ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ దాటవేస్తూ.. ఈ ఖరీఫ్‌లో భరోసా లేదని ప్రకటించడం సిగ్గుచేటన్నారు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కువ కాలం మన్నన కొనసాగించదని అధ్యక్షులు పొనగంటి సంపత్ జోస్యం చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. రైతు బంధు పథకానికి రాం రాం చెబుతారని ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చెప్పిన మాటలు సంపత్ గుర్తు చేసారు. రైతాంగాన్ని మోసం చేయడం, బడుగు బలహీన వర్గాలను మోసం చేయడం, నిరుద్యోగ యువతను మోసం చేయడంతో కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లిందని సంపత్ నిప్పులు చెరిగారు. లక్షలాది మంది రైతుల నోట్ల మట్టి కొట్టి.. రేపు.. మాపు అంటూ రైతులను బొ ంకించినప్పుడే.. ఈ ప్రభుత్వం మీద అనుమానం కల్గిందన్నారు. ప్రభుత్వ అసమర్ధత వల్ల వారి చేతకాని తనం వల్ల రైతులను మోసం చేయడం పుట్టగతులు ఉండవన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు 40 శాతం మంది రైతులకు కూడా రైతు రుణమాఫీ చేయని విషయాన్ని ఆయన గుర్తు చేసారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎకరాకు 15వేల రూపాయలు రైతుల ఖాతాలలో వేసే వరకు బిఆర్‌ఎస్ పార్టీ తరుపున రైతు పోరాటాలు చేస్తామని రైతు సహాకార సంఘం అధ్యక్షులు పొనగంటి సంపత్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ నేతలు పాతకాల రమేష్, పొల్సాని మనోహర్‌రావు, మొలుగు దిలీప్, నవీన్‌కుమార్, సరిగోమ్ముల వెంకటేష్, వర్ధినేని రవీందర్‌రావు, కొలిపాక శ్రీనివాస్, తాళ్లపెల్లి శ్రీనివాస్, గందె శ్రీనివాస్, ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, నీల కుమార్, సత్యనారయణ, మావురపు భాస్కర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సమ్మిరెడ్డి, మల్లయ్య, పేరాల సంపత్‌రావు, తక్కల్లపల్లి సత్యనారయణరావు, ఇంద్రాసేనారెడ్డి, రవీందర్‌లతో పాటు డివిజన్ పరిధిలో వేలాది మంది రైతులు ధర్నాలు, రాస్తారోకాలలో పాల్గొన్నారు.

# 79వ జ్ఞానయజ్ఞం హనుమాన్ చాలీసా - గీతా సత్సంగ్ నిర్వహణ

**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:** గీతా సత్సంగం మెట్‌పల్లి వారి ఆధ్వర్యంలో ఆదివారం 79వ జ్ఞానయజ్ఞంలో భాగంగా హనుమాన్ చాలీ సా యజ్ఞం సమాపన కార్యక్రమం కమ్మర్‌పల్లి పాటి హనుమాన్ వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్తమ గీతా ప్రచారక్, మెట్‌పల్లి గీతా సత్సంగం వ్యవస్థాపకులు చీలమంతుల ఛత్రపతి గురూజీ మెట్‌పల్లి హనుమాన్ దేవాలయంలో క్లాస్‌లు పూర్తి చేసి ఆదివారం సమాపన చేశారు. ఈ కార్యక్రమంలో గణపతి భజన, గురు ప్రార్థన, విష్ణు సహస్ర నామ పారాయణం, హనుమాన్ చాలీసా, భజనలు, ముఖ్య వక్తలుగా బెజ్జారపు మురళీ, రిటైర్డ్ టీచర్, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ టి.ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు అల్లకట్టు సత్యనారాయణ, మర్రి భాస్కర్, గాదె రమేష్, మహాజన్ హరీష్, నందయ్య సాదర్, లక్ష్మీ, సంతోషి, తోపారపు రాజేందర్, రవి,




గజవాడ గంగాధర్, ఇల్లేందుల కిషన్, భూమయ్య, మంచాల శ్రీమన్నారాయణ, లవకుమార్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న క్షేత్రం భక్తజన సంద్రం



**వేములవాడ, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా పేరు గాంచిన వేములవాడ రాజన్న క్షేత్రం ఆదివారం భక్తులతో జనసంద్రంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రాజన్న ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. వేకువజాము నుంచే స్వామి వారి దర్శనానికి భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, స్వామివారి మొక్కులు తీర్చుకొని క్యూలైన్ల ద్వారా దర్శించుకున్నారు. క్యూలైన్ల ద్వారా దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. ఆదివారం సెలవు దినం కావడంతో భక్తుల రద్దీ పెరిగిందని ఆలయ అధికారులు తెలిపారు. 20వేల పైచిలుకు భక్తులు ఆదివారం స్వామివారిని దర్శించుకున్నారు.

# సీఎం ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** రాష్ట్రంలోని తొమ్మిది విశ్వవిద్యాలయాల కులపతుల నియమాకాల్లో ఎస్సీ సామాజీక వర్గానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం హైదరాబాద్‌లో కలిసి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉమ్మడి జిల్లా ఫుట్‌బాల్ పోటీల విజేతగా పెద్దపల్లి జట్టు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఫుట్‌బాల్ పోటీల విజేతగా పెద్దపల్లి జట్టు నిలిచింది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 బాలుర, బాలికకల ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఆదివారం స్పందన మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో టోర్నమెంట్ నిర్వహించారు. పెద్దపల్లి బాలుర జట్టు 2-1 స్కోర్‌తో కరీంనగర్ జట్టుపై విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. అలాగే బాలికల విభాగంలో పెద్దపల్లి జట్టుపై కరీంనగర్ బాలికల జట్టు విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ టోర్నమెంట్‌లో పెద్దపల్లి, కరీంననగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల బాల బాలికల జట్లు పాల్గొన్నాయి. సుమారు 170 మంది బాల బాలికలు ఈ పోటీల్లోపాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రటరీ కొమ్రోస్ శ్రీనివాస్ పోటీలను ప్రారంభించగా, వివిధ జిల్లాల పిఈటిలు నక్క శ్రీనివాస్, శేఖర్, సత్యనారాయణ, సాయి కుమార్ పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జక్కుల దామోదర్ రావు హాజరై మాట్లాడుతూ చదువులతోపాటు క్రీడలోనూ రాణించాలని, క్రీడా రంగంలోనూ మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పందన ప్రిన్సిపాల్ రవీందర్ రావు, ట్రస్మా అధ్యక్షులు టంగుటూరి రాజయ్య, శంకరయ్య, నక్క శ్రీనివాస్, సోమశేఖర్, సత్యనారాయణ తదితరులున్నారు.

